నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 29 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# స్వర్ణాంధ్ర విజన్ 2047లో విద్యార్థులు భాగస్వాములవ్వాలి

## కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప మేజర్ న్యూస్ : యువత విద్యార్థులు స్వర్ణాంధ్ర 2047విజన్‌లో భాగస్వాములై మీ భవిష్యత్తును మీరే నిర్మించుకు నేందుకు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. శనివారం పబ్లిక్ గ్రీవెన్స్ హాలులో స్వర్ణాంధ్ర విజన్ 2047 పై నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన పాఠశాల, క్లస్టర్ స్థాయిలో, సెప్టెంబర్ 27 వ తేదీన మండల స్థాయిలో విజన్ స్వర్ణ ఆంధ్ర 2047 పై వ్యాసరచన, వకృత్వం , డిబేటింగ్ ల మీద విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థులకు సెప్టెంబర్ 28 తేదీన మున్సిపల్ హైస్కూల్ గాంధీనగర్ యందు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించా రు. ఈ పోటీలలో 36 మంది విద్యార్థులు వ్యాసరచన, 36 మంది వక్తృత్వ పోటీలకు, 42 మంది డిబేటింగ్ పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం అనురాధ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ,కడప మండల విద్యాశాఖ అధికారి, సెక్టోరియల్ అధికారులు, న్యాయ నిర్ణేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు









టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగానికి తగిన ప్రాధాన్యతనివ్వండి ... 8లో






# మా పెద్దన్న నుంచి ప్రాణహాని ఉంది

**మీడియా ఎదుట వాపోయిన బాధితుడు**

**లక్కిరెడ్డిపల్లి, గాలివీడు పోలీసులు వేధిస్తున్నారు**

**ఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్న బాధితుడు**




రాయచోటి, మేజర్ న్యూస్: ఆస్తుల పంపకాల విషయంలో తన కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని అన్నమయ్య జిల్లా గాలివీడు మండలానికి చెందిన హనూస్ కుమార్ శనివారం నాడు ఎస్పీ కార్యాలయ సమీపంలో మీడియా ఎదుట ఆవేధన వ్యక్తం చేశారు. బాధితుడు మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాలివీడుకు చెందిన పొడిదానరి దేవశిఖామణి, ఇంద్రారాణి దంపతుల చివరి కుమారుడు హనూస్ కుమార్. తాను 2020లో ప్రేమ వివాహం చేసుకున్నానని, ఈ వివాహం తల్లిదండ్రులతో పాటు అన్న అయిన డిప్యూటి తహసీల్దార్ పాల్ భాస్కర్, అక్క, చెల్లెళ్లకు ఇష్టం లేదని తెలిపారు. అయినప్పటికీ వేరే కాపురం పెట్టి జీవిస్తున్నానని తెలిపారు. మా తల్లితండ్రుల మరణాంతరం ఆస్తిలో నా వాటా ఇవ్వాలని పెద్ద అన్న డిప్యూటి తహసీల్దార్ పాల్ భాస్కర్ ను పదే పదే అడగడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి నన్ను తిప్పుకుని ప్రస్తుతం నీకు ఆస్తిలో వాటా లేదని వేధిస్తున్నారని తెలిపారు. గాలివీడులోని ఇళ్లు, అదే విధంగా 51 సెంట్ల భూమి, కడపలోని 10 సెంట్ల భూమిలో నీకు చిల్లి గవ్వ కూడా ఇవ్వని అని బెధిరిస్తున్నారని ఆయన తెలిపారు. నేను గట్టిగా నీలదీయడంతో నాపై దిశ కేసు, రెడ్ శ్యాండిల్ కేసు పెడుతామని బెదిరిస్తున్నారని తెలిపారు. గాలివీడు, లక్కిరెడ్డివల్లె పోలీసులు నాకు ఫోన్ చేసి వేధిస్తున్నారని ఆయన తెలిపారు. గాలివీడు, లక్కిరెడ్డిపల్లె పోలీసులు మా అన్న వాళ్లకు అమ్ముడుపోయి నన్ను వేధిస్తున్నారని తెలిపారు. శుక్రవారం నాడు లక్కిరెడ్డిపల్లె సబ్ జిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి మా ఆస్తులు కోర్టులో ఉన్న 7లో

## బద్వేల్ జడ్జి గాయత్రి ఆకస్మిక తనిఖీ




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్లలోని సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర, గిరిజన వసతి గృహా లను బద్వేల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిసరాలు పరి శీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. హాస్టల్లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్‌లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డెన్‌లు బాలుడు, భవాని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ గణేష్‌లు పాల్గొన్నారు.

# అవార్డుతో మరింత బాధ్యత పెంచింది

### రాష్ట్రస్థాయి పురస్కార గ్రహీత బాలగొండ గంగాధర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: పర్యాటక రంగంలో తను చేసిన పరిశోధనలు, సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పురస్కార అవార్డును ప్రదానం చేసిందని, దీంతో మరింత బాధ్యతను పెంచిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకుడు, రాష్ట్రస్థాయి పురస్కార గ్రహీత బాలగొండ గంగాధర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేసిన పురస్కారంతో చాలా ఆనందంగా ఉందన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో తన అనుభూతిని పంచుకున్నారు. వృత్తి రీత్యా చరిత్ర అధ్యాయపకునిగా ఉన్నప్పటికీ పర్యాటక రంగంపై మక్కువ పెంచి, అనేక వ్యాసాలు రాశారన్నారు. అలాగే కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యాటక రంగాన్ని డిగ్రీ కోర్సుగా ప్రారంభించడంతో పాటు వివిధ అంశాలపై కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఉన్నత విద్యాశాఖ ప్రారంభించిన డిగ్రీ సిలబస్‌కు సంబంధించి, స్కిల్ డెవలప్‌మెంట్ టూరిజం గైడెన్స్ పుస్తక రచనలో భాగస్వామ్యం, అలాగే కడప టూరిజం గైడ్ పుస్తకం ద్వారా జిల్లాలోని చారిత్రాత్మక, వారసత్వ, పుణ్యక్షేత్రాలను సవివరంగా, క్లుప్తంగా వివరించామన్నారు. వీటి ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సలెన్స్ ఇన్ ౖవైటింగ్ తో బహూమానించిందన్నారు. పర్యాటక రంగం రాయలసీమ జిల్లాల్లో కడప జిల్లా ప్రత్యేకతను సంతరించుకుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మక పర్యాటకం, యాత్రికుల పర్యాటకం, నేచురల్ పర్యాటకం, క్రీడా పర్యాటకం, అడ్వెంచర్ టూరిజంతో కడప జిల్లా విశిష్టతమైందని, దీనికి ఫ్రెండ్లీ టూరిజం తోడైతే పర్యాటక రంగం హబ్‌గా మారడం ఆశ్చర్యం లేదన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్‌లు విశిష్టమైన పురస్కార అవార్డును ప్రదానం చేశారన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారయత్నం

### ఫోక్సో కేసు నమోదు : సి.ఐ.

చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నేరుసుపల్లి గ్రామపంచాయతీ అప్పి రెడ్డి గారి పల్లెలో ఆరేళ్ల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన యువకుడు అత్యాచారయత్నానికి . తల్లిదండ్రుల పిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సిఐ నాగరాజు విచారించి యువకుడిని అరెస్టు చేసి ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వైద్య పరీక్షల కోసం బాలికను కడప రిమ్స్‌కు తరలించామని తెలిపారు.

## త్వరగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసుకోండి

### ఎంపీడీవో ముకుందా రెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ఇళ్ళు మంజూరై ఇంకా పూర్తి కాకుండా వివిద నిర్మాణ దశలో ఇల్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమంలో భాగంగా ముద్దనూరు టౌన్ లోని లే ఔట్-2లో ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు అవగాహనను కల్పించారు. త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, ఏపిఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఉచితంగా ప్రొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలం యామవరం గ్రామానికి చెందిన 50 మంది రైతులకు 50 మినీ కిట్స్ ప్రొద్దుతిరుగుడు విత్తనాలను యామవరం రైతు సేవా కేంద్రంలో పంపిణీ చేసినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఎన్ డి ఎస్ హెచ్ 1012 రకం విత్తనాలను ఒక్కొక్క పాకెట్లో రెండు కేజీలు చొప్పున మొత్తం 50 మంది రైతులకు అందివ్వడం జరిగిందన్నారు. యామవరం గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా, ఈ మినీ కిట్స్ ను అందించినట్లు తెలిపారు. ఈ రకం విత్తనాలు మన ప్రాంతానికి అనుకూలంగా ఉంటాయా? ఉండవా? అని అలాగే చీడపీడలు ఆశించకుండా తట్టుకుంటాయా? లేవా? పంట పెరుగుదల దిగుబడులు ఎంత మేరకు వస్తాయి, అనే విషయాలను తెలుసుకొని రాబోయే కాలంలో మన ప్రాంతాలకు అనుకూలంగా ఉంటే, విస్తారంగా సాగు చేసుకునేందుకు తద్వారా విస్తృతంగా సాగు చేయుటకు, వ్యవసాయ శాఖ ద్వారా ఈ రకం విత్తనాలను అందివ్వడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆర్ ఎస్ కే సిబ్బంది గంగయ్య , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నట్లు వివరించారు.

# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన టిడిపి నాయకులు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: యర్రగుంట్ల మున్సిపల్ నూతన కమిషనర్ శేష ఫణిని శనివారం టిడిపి సీనియర్ నాయకులు కొండారెడ్డి తుంగ యాదవ్ మహమ్మద్ రఫీ లు మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను చర్చిస్తూ, స్థానిక ప్రజలు త్రాగునీరు సమస్య లతో ఇబ్బందులు పడుతున్నారని త్రాగునీరు సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని వెంటనే పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు

# ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల"లో "స్వచ్ఛతా హీ సేవా"లో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం శనివారం కళాశాలలో నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కళాశాల ప్రధాన భవనము పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కలుపు మొక్కలు మరియు ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకము అధికారులు డాక్టర్ జయమ్మ మరియు డాక్టర్ నివేదిత విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ అరుణ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీ.డి డాక్టర్ రాజ శేఖర్ పాల్గొన్నారు.

## కలియుగం దైవంపై రాజకీయాలు తగవు

### భక్తుల మనోభావాలు దెబ్బతీసే చర్యలు మానుకోవాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: కలియుగ దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామిపై రాజకీయాలు తగవని వేంపల్లె పట్టణం, గాజులపేటకు చెందిన భక్తుడు పోలేపల్లి గణేష్ వాపోయారు. శనివారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామిని సతిసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగిందని, గత రోజుల నుంచి ప్రచారం జరుగుతోందని, అలాంటివి ఏదైనా జరిగింటే చర్యలు తీసుకోవాలి తప్ప, రాజకీయం చేయరాదని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని మతాలకు చెందిన సంస్థలకు టిడిపి బోర్డు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అలాంటి బోర్డును భ్రష్టు పట్టించేందుకు చేస్తున్న పన్నాగాలు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఇష్టమైన దైవం శ్రీవెంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమల లడ్డుపై రాజకీయం చేయకుండా, భక్తుల మనోభావాలు గుర్తించి వ్యవహారించాలని కోరారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన ఉప జిల్లా విద్యాశాఖ అధికారి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల సందర్శనలో భాగంగా జిల్లా ఉపాధి విద్యాశాఖ అధికారి కృష్ణప్ప మండల ప్రాథమిక పాఠశాల మెయిన్ మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక ( మెయిన్ ) పాఠశాలలోని విద్యార్థుల అభ్యసనలను పరిశీలించారు. వారి వద్ద నుండి మంచి సమాధానం రావడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం చాలా బాగుందని కితాభించారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని సందర్శించి హర్షం వ్యక్తం చేయడమే కాకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో అవకాశం ఉన్నంత మేరకు గ్రంథాలయం ఏర్పాటు చేసి విద్యార్థులలో పట్టణ సామర్థ్యాలను పెంపొందించాలని ఆయన తెలియజేస్తూ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులను అభినందించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను పరీక్షించారు. వారితో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని మంచి మార్కులతో ఉత్తీర్ణులై అటు తల్లిదండ్రులకు,ఇటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో పాటు సహబంతి భోజనం చేశారు. తదనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు పిల్లలకు బోధించే పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పాఠ్యాంశ ప్రణాళికను సిద్ధం చేసుకుని విద్యార్థులకు పాఠాలు బోధించాలని, తద్వారా విద్యార్థులు పరీక్షలలో మరింత రాయించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ వైరస్ గురించి అవగాహన



కేవి పల్లె మేజర్ న్యూస్ వరల్డ్ రేబిస్ డే "సందర్భంగా జిల్లెలమంద వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లెలమంద లో రేబిస్ వ్యాధి పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క కాటు, పిచ్చి కుక్క కరిచినపుడు దాని లాలాజలంలో వుండే "రేబిస్ వైరస్" క్రిములు మానవ శరీరంలోనికి గాయం ద్వారా ప్రవేశించును. గాయం లోతును బట్టి మెదడు నుండి దూరంను బట్టి ఒకటి నుండి మూడు నెలలలోపల ఆవ్యక్తికి రేబిస్ వ్యాధి వస్తుంది. వ్యాధి సోకిన తరువాత వ్యాధి లక్ష్యణాలు కనిపించిన మూడు నుండి నాలుగు రోజులలో రోగి మరణిస్తాడు. రేబిస్ 100% ప్రాణం తకరం ఐనప్పటికి సకాలంలో టీకాలు వేయడం ద్వారా నివారించ వచ్చు. 15400 టోల్ నెంబర్ కి కాల్ చేసి కుక్క కాటు కి ప్రథమ చికిత్స, యాంటి రేబిస్ టీకాల షెడ్యూల్, మీ దగ్గరలో టీకా కేంద్రం, వీధి కుక్కలకి టీకాలు వేయడం మరియు జంతువుల జనన నియంత్రణ వంటి విషయాలు తెలుసు కోవచ్చు అని వివరించారు. కుక్క కరిచిన వెంటనే సబ్బు, వేడి నీళ్లతో వెంటనే గాయాన్ని బాగా శుభ్రపరచాలి. గాయం పై కట్టు కట్టకూడదు, గాయం నుండి రక్తస్రావం జరగనివ్వాలి, దీని వలన రేబిస్ కొంతవరకు బయటకు వస్తుంది. కార్యక్రమంలో పిహెచ్ఎన్ లలిత, పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు నూతన కాల్వ, మారెళ్ల లలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడడమే జనసేన లక్ష్యం




మొలకళచెరువు మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె నియోజక వర్గం ములకలచెరువు మండలం, కనిగోండ రాయస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం గౌరవ శ్రీ కొనిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో జనసైనికులు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో అత్యంత భక్తిగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అవహేళన చేసే విధంగా కల్తీ చేసి హిందూ ధర్మానికి మచ్చ తెచ్చారు అని పోతుల సాయినాథ్ తెలిపారు. కార్యక్రమంలో హీరో షోరూం సురేంద్ర, ములకల చెరువు ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బి కొత్తకోట మండలం ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, శంకర, ఉత్తన్న, సుబ్బు, బబ్లు, నవీన్, అరుణ, భూపతి, నాగేంద్ర, రాకేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు

# రాత్రివేళల్లో ట్రాన్స్ ఫార్మర్లపై దృష్టి ఉంచండి : ఎడి భాస్కర్ రావు

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గ మూడు మండలాలలో ఉన్న వ్యవసాయ మోటార్ల యజమానులు ప్రత్యేక శ్రద్ధతో ట్రాన్స్ఫార్మర్లను గమనించాలని రైల్వే కోడూరు విద్యుత్ శాఖ ఏడి భాస్కర్ రావు తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి రాగి కాపర్ వైర్లను దొంగలిస్తున్నారని దీనిపై రైతులు శ్రద్ధ కనబరచాలని ఆయన తెలిపారు ముఖ్యంగా ప్రతి ఒక్క వ్యవసాయ రైతు దీనిపై దృష్టి సారిస్తే అనుమానంగా ఉన్న వ్యక్తులు గుర్తించాలని ఆయన కోరారు ఇప్పటికే మూడు మండలాలలో ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి వైర్లను దొంగలిస్తున్నారని అన్నారు దీనిపై అప్రమత్తంగా ఉండి విద్యుత్ చోరీలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో స్వదేశానికి చేరుకున్న ముని స్వామి.!



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు బ్రతుకు తెరువు కోసం డబ్బు సంపాదించాలనే ఆశతో, తమ బిడ్డలను ప్రయోజకుల్ని చేయడానికి మలేషియా వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ముని స్వామికి ఊరట లభించింది. పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన మునిస్వామి తమ పిల్లలను పెద్ద చదువులు చదివించి ప్రయోజకుల్ని చేసి, తమ కష్టాలు తొలగించు కోవాలని 3లక్షల రూపాయలు అప్పుచేసి రాయచోటికి చెందిన ఓ ఏజెంట్ ద్వారా మలేషియా వెళ్ళాడు. నెలకు 50వేల రూపాయలు వేతనం అంటూ మాయ మాటలు చెప్పి నర్సరీ పని చేయాలి అంటూ ఈ నెల 10వ తేదీ తీసుకువెళ్లి అక్కడ కారు షెడ్ లో పనికి పంపారు. రెండురోజుల తర్వాత అక్కడ పని లేదంటూ కనీసం భోజనం కూడా లేకుండా ఓ ఇంట్లో బంధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. తినడానికి తిండి లేకుండా ఇబ్బందుల్లో ఉన్న మునస్వామి సమాచారం కుటుంబ సభ్యుల కు అందించాడు. దాంతో కాకులారంపల్లి టీడీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు విన్న వించడంతో వెంటనే చరవాణి ద్వారా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు దృష్టికి తీసుకోవెళ్లడంతో స్పందించిన ఎస్పీ ఏజెంట్ వివరాలు కనుగొని సమాచారం తెలుసుకొని వెంబసీ ద్వారా ముని స్వామి స్వదేశానికి పిలిపించారు.దాంతో మునిస్వామి వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయాలకు ఆలయాలను వాడుకోవడం సిగ్గుచేటు



రామాపురం మేజర్ న్యూస్ : రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ఆలయాలను రాజకీయాల్లోకి దించడం సిగ్గుచేటైన విషయమని రామాపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపీపీ గడిగోట జనార్ధన్ రెడ్డి. జడ్పిటిసి మాసన వెంకట రమణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రామాపురంలోని హరిహరాలయంలో శనివారం వైఎస్ఆర్సిపి కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు సమంజసం కాదని వారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే తిరుమల లడ్డు పరీక్షించారని తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి కలిపారంటూ వచ్చిన వదంతులు కేవలం రాజకీయ దురుద్దేశమైనవని వారన్నారు. రాజకీయ దురుద్దేశంతోనేఈ ఆరోపణలని అన్నారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ కడప జిల్లా కేంద్రం ఎర్రముక్కపల్లె లోని నవీన్ న్యూరో కేర్ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ నవీన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం మండల ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సూర్య నేటి దినపత్రికతో మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు జీవిస్తున్నారని పూట గడిచేందుకు ఇబ్బందుల పడుతున్న ప్రజల సౌకర్యార్థం వైద్యం చేయించుకునేందుకు స్తోమత లేని వారి సౌకర్యార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తలనొప్పి, మూర్ఛ, వణుకుడు, కంప వాతము, మతిమరుపు, వింత ప్రవర్తన, నరముల బలహీనత, నడుము నొప్పి, తిమ్మర్లు, తలనొప్పి, మంటలు, కళ్ళు తిరగడం, నిద్ర లేకపోవడం, చిన్నపిల్లల ఎదుగు దల లోపము, బుద్ధి మాంద్య పిల్లలకు చికిత్సలు తమ ప్రత్యేకత అన్నారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా ఆయన తెలియజేయడం జరిగింది. ఉదయం 9:00 గంటల నుంచి 12 :00 గంటల సమయం వరకు ప్రతి ఒక్కరికి చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సీఎం చంద్రబాబుకు వెంకటేశ్వరస్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలి

## మదనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పవిత్రమైన తిరుమలలో లడ్డు ప్రతిష్టను దెబ్బతీసే విధంగా టిడిపి విధానాలు ఉన్నాయని,సీఎం చంద్రబాబుకు వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని అన్నమయ్య జిల్లా, మదనపల్లి శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ విశిష్టతను దెబ్బతీసేలా రాజకీయ దుర్బుద్ధితో చంద్రబాబు నాయుడు చేసిన వాఖ్యలకు నిరసనగా వైఎస్సార్సీపీ శ్రేణులు ఆలయంలో పూజలు నిర్వహించి ఆయన పాపం ప్రక్షాలన జరగాలని కోరుకున్నామని తెలియజేశారు. కార్యక్రమానికి నియోజకవర్గ నుంచి కార్యకర్తలు నాయకులు అభిమానులు వచ్చినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి,కౌన్సిలర్లు సుగుణ ఆంజనేయులు, వెంకట శివారెడ్డి, బొమ్మాడి రామకృష్ణారెడ్డి, గిరిజా సాయిశేఖర్ రెడ్డి, అనంత మునిశేఖర్, రజిని నరేంద్ర, ఈశ్వర్ నాయక్, మాధవరెడ్డి, నాగరాజ, మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా 140 జయంతి వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం గుర్రం జాషువా 140 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ అభ్యుదయ భావాలను సమాజంలో పెంచే దిశగా ఆయన రచనలు చేశారన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటపతి మాట్లాడుతూ తెలుగు వారు విర్రవీగ వెలసినటువంటి కవి గుర్రం జాషువా అని కీర్తించారు. గబ్బిలం,కాందీశుకుడు, ముసాఫిర్లు మొదలైనటువంటి కావ్యాలు గుర్రం జాషువా వ్యక్తిత్వానికి నిలువుటద్దాలుగా కొనియాడారు. భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు,కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ తాళం బెడు సాయి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఖండకావి రచనలో జాషువా సుప్రసిద్ధులని, అంటరానితనాన్ని నిర్మూలించ డానికి, జాషువా విశేష కృషి చేశారన్నారు. ఎన్ఎస్‌ఎస్ అధికారి సేగు రెడ్డెప్ప రెడ్డి జాషువాని,జాషువా రచనల్ని కొని యాడారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటపతిని సత్కరించారు.

# కవి కోకిల గుర్రం జాషువా



రాజంపేట,మేజర్ న్యూస్ నాటి సమాజంలో కులం కారణంగా అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని తన కలాన్ని ఎక్కుపెట్టి రచనలు చేసి ప్రజలలో మార్పు కై కృషిచేసిన కవి కోకిల గుర్రం జాషువా అని తెలుగు భాషా సంరక్షణ సమితి నాయకులు కాకర్ల రాముడు, గంగనపల్లి వెంకటరమణ, బొట్టా రామచంద్రయ్య నాయుడులు పేర్కొన్నారు. గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జవులీ బజారులోని సరస్వతీ విద్యా మందిరంలో తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన తెలుగు సాహితీ వినీలాకాశంలో చిరస్థాయిగా నిలిచిపోయే రచనలు చేసి ప్రజల పరివర్తనకు దోహదం చేశాడని వారు పేర్కొన్నారు. ఖండ కావ్య రచయితగా గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న జాషువా తనదైన బాణీలో అన్ని మతాలకు చెందిన రచనలు చేసిన ధీశాలి అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి. నాయకులు శ్రీనివాసుల నాయుడు విద్యామందిరం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు దయాకర్, పుష్పలత, శ్రావణి, కళ్యాణి, మౌనిక, పావని, మస్తానీ, సబియా పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా అత్యంత పారదర్శకంగా ఉండాలి

### - అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### - సబ్ కలెక్టర్ మేఘస్వరూప్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె నియోజకవర్గంలో పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండాలన్న లక్ష్యంతో అన్ని రాజకీయ పార్టీల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తెలిపారు.శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఓటర్ల జాబితా ప్రక్రియపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో 2,66,800 ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,66,208 మందిని సర్వే చేయడం జరిగిందన్నారు. డబుల్ ఎంట్రీ ఉన్న ఓట్లు,ఒకే ఇంటి నెంబరుతో ఉన్న అక్రమ ఓటర్లు, స్థానికేతర ఓట్లు, చని పోయిన వారి ఓట్లును గుర్తించాలని తెలిపారు. పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో ఉన్న వారికి ఆ ప్రాంతంలోనే పోలింగ్ బూతు కేటాయిస్తే ఓటర్లకు అనుకూలంగా ఉండడంతో పాటు ఓటు శాతంకూడా పెరుగుతుందని సూచించారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఈ విషయాన్ని పరిశీలించి తగు పరిష్కారం చేద్దామన్నారు. సమావేశంలో సిపిఎం శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి రెడ్డి సాహెబ్,టిడిపి నుంచి బాలు స్వామి, జనసేన నుంచి జంగాల శివరామ్, బిజెపి నుంచి భగవాన్,సిపిఐ మురళి, అమ్ అద్మీపార్టీ రహీం నాయకులు, మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# నెలవారీ పదోన్నతులు చేపట్టాలి

### 30 శాతం ఐ.ఆర్‌ను వెంటనే ప్రకటించాలి

### కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్



రాయచోటి, మేజర్ న్యూస్: స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా జూనియర్ లెక్చరర్‌లగా, ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా ఇచ్చే నెలవారీ పదోన్నతులను వెంటనే చేపట్టాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాస్ రాజు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం నోబుల్ టీచర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదులో భాగంగా సంబేపల్లి మండలంలోని పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ కొత్త పిఆర్సి అమలులోనికి వచ్చేంత వరకు ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొత్త పిఆర్సి కోసం కమిటీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వం నిలుపుదల చేసిన పిఎఫ్, ఏపీజి ఎల్ఐ, పదవీ విరమణ ప్రయోజనాలు, సంపాదిత సెలవుల నగదు చెల్లింపు వంటి పాత బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నోబుల్ టీచర్ అసోసియేషన్ నాయకులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ జూనియర్ కాలేజీల్లో, డైట్‌ల నందు అధ్యాపకులను తాత్కాలిక ప్రాతిపదికన కాకుండా శాశ్వత పద్ధతిలో పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలని ఆయన కోరారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేసేందుకు అడ్డంకిగా ఉన్న 117 జీవోను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, నోబుల్ టీచర్ అసోసియేషన్ నాయకులు నల్లమల్ల రామాంజలు, రెడ్డన్న, ఓబుల్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, నాగేశ్వర, రెడ్డయ్య రాజు, మధుసూదన్ రెడ్డి, పేరయ్య, రామయ్య, రామానాయుడు, రాజేంద్ర నాయుడు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు





సిద్ధవటం మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు సిద్ధవటం టిడిపి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడ టిడిపి కార్యాలయం నందు శనివారం ఉదయం కలసి మండల సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది అని వారన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు టిడిపి పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - డేటా సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పని చేస్తున్న ఎం.కిరణ్‌కుమార్‌కు వెల్లూరులోని వెల్లూర్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ (ఆటోమేటెడ్ లూంగ్ నోబుల్ క్లాసిఫికేషన్ త్రో డీప్ లెర్నింగ్ అప్రోచెస్ విత్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్)పై అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఆంథోనిరాజ్ ఎ.పర్యవేక్షణలో చేసిన పరిశోధనను గాను డాక్టరేటును అందించినట్లు ఆయన అన్నారు. కిరణ్‌కుమార్‌ను కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ అభినందనలు తెలియజేశారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి యర్రపు రెడ్డి రవీంద్రారెడ్డి




సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం ఎంకేఆర్ జూనియర్ కాలేజ్ నందు యర్రపు రవీంద్రారెడ్డి 22వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విగ్రహం దగ్గర యర్రపు రవీంద్రారెడ్డి సతీమణి జయమ్మ, కుమారుడు అజయ్ రెడ్డి, బావమరిది విన్నం రెడ్డి గంగిరెడ్డినివాళులు అర్పించారు. అనంతరం యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి మాట్లాడుతూ మా తాత స్వతంత్ర సమరయోధుల ఆదర్శంగా తీసుకుని మా నాన్న రవీంద్ర రెడ్డి మండల పేద ప్రజల కోసం, పేద విద్యార్థుల కోసం ఎంకేఆర్ జూనియర్ కాలేజ్ అభివృద్ధికి కృషి చేశారని అనంతరం రెస్కో చైర్మన్గా గా బాధ్యతలు తీసుకుని మండల అభివృద్ధి కోసం కృషి చేశాడని ఆయన వారసుడిగా నేను ఈ మండల ప్రజల కోసం నిత్యం కృషి చేస్తానని మా తండ్రి ఆశయాల సాధన కోసం ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం అండగా ఉంటాననిఅన్నారు. అనంతరం యర్రపు రెడ్డి అజయ్ రెడ్డికి కాలేజీ స్కూల్ అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి మాజీ సర్పంచ్ యర్రపు రెడ్డి జయమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామస్వామి రెడ్డి,మాజీ ఎంపీటీసీ శకుంతల, రెహమాన్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, ఆనంద్ రెడ్డి, ఆర్జియన్ స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బరాజు ,యర్ర పు రెడ్డి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అభిమానులు, ఎం కె ఆర్ జూనియర్ కాలేజ్ అధ్యాపకులు, పిడి నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు

# పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

### పిడి రామదేవి



సుండుపల్లె మేజర్ న్యూస్ ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత ను నివారించవచ్చునని పిడి రమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు పౌష్టిక ఆహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనానంతరం రమాదేవి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం పై గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించాలని, అంగన్వాడి స్కూల్ పిల్లలకు కూడా మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని అలాగే యుక్త వయసు బాలికలు రతహీనత వంటి సమస్యల నివారణకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకునే విధంగా అంగన్వాడి టీచర్లు వ్యవహరించాలని అన్నారు. అలాగే బాలింతలు గర్భిణీ స్త్రీలు పోషిక విలువలతో కలిగిన ఆకుకూరలు కాయగూరలు పండ్లు పాలు గుడ్లు, రోజువారి ఆహారంలో తీసుకోవాలని అలాగే ధాన్యాలైన రాగులు జొన్నలు సజ్జలు తీసుకుంటే మంచిదని తల్లి బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే బియ్యం కందిపప్పు నూనె పాలు గుడ్లు రాగిపిండి బెల్లం ఖర్జూరం మొదలైన వస్తువులు అందేలా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లౌడ్ కంప్యూటింగ్ సాంకేతికతపై ప్రత్యేక సదస్సు

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీ లో శనివారం క్లౌడ్ కంప్యూటింగ్ పై ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టెక్ మహేంద్ర, హైదరాబాదు నుంచి క్లౌడ్ నిపుణులు టి మహిధర్ పాల్గొని క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాముఖ్యతను, వివిధ రకాల క్లౌడ్ సేవలను విశ్లేషించారు. క్లౌడ్ కంప్యూటింగ్ లో పబ్లిక్ క్లౌడ్, ప్రైవేటు క్లౌడ మరియు హైబ్రిడ్ క్లౌడ్ వంటి విభాగాలు ఉన్నాయని, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. క్లౌడ్ ప్రొవైడర్స్ లో ఏడబ్ల్యుఎస్, అజూర్, గూగుల్ క్లౌడ్, ఒరాకిల్ వంటి ప్రముఖ సంస్థల సేవలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే ఇన్ ఫ్రాస్ట్రక్చర్ యాస్ ఏ సర్వీస్, ప్లాట్ ఫామ్ యాసే సర్వీస్ మరియు సాఫ్ట్ వేర్ యాసే సర్వీస్ గురించి వివరించడంతోపాటు ఏడబ్ల్యుఎస్ లోని డేటా సెంటర్, అవైలబులిటీ జోన్, రీజియన్ వంటి వాటి ప్రాముఖ్యతను హై అవైలబులిటీ, డిజాస్టర్ రికవరీ విధానాలను చర్చించారు. ఈసి-2, విపీసి, ఎస్-3, ఆర్డీఎస్, ఐఎఎం వంటి ఏడబ్ల్యుఎస్ సేవల వాడుకను విద్యార్థులకు వివరించారు. ఈ సదస్సులో కంటైనరైజేషన్, డెవ్ ఓప్స్, సోర్స్ కోడ్ మేనేజ్మెంట్ మరియు ప్యాకేజింగ్ టూల్స్ ప్రాముఖ్యతను వివరించారు. జెంకిన్స్, ఏడబ్ల్యుఎస్ సిఐసిడి వంటి టూల్స్ ఉపయోగం, రిపాజిటరీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్మెంట్ మరియు క్రియేటింగ్ టూల్స్ తో క్లౌడ్ సేవలను అందించడంలో అవగాహన కల్పించారు. ఈ సదస్సు విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం, పరిశ్రమలు తాజా ట్రెండ్స్ పై అవగాహనను పెంచుతూ భవిష్యత్తులో కెరీర్ అభివృద్ధికి ప్రేరణగా తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఏఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ టి.హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం కూటమి ప్రభుత్వందే : వైఎస్ఆర్సీపీ నాయకులు

## వేములలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ మండల కన్వీనర్, జెట్పీటిసి,ఎంపీపీ ల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేములలోని కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం లో వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు పాపాలు ప్రజలకు తగలకుండా ప్రత్యేక పూజలు చేసిన వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి, వేముల మాజీ జెడ్పీటీసీ నాగెళ్ల సత్య ప్రభావతమ్మ,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,పీసీబీ మాజీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డిల ఆద్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవుడు విశయం లో చంద్ర బాబు రాజకీయాలు చేయడం అలవాడే అని అన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రవృత్తికి, అతడి స్వార్ధరాజకీయాల కోసం దేవదేవుని ప్రసాదాల మీద ఆరోపణలు తెచ్చి, భక్తుల్లో గందరగోళమైన పరిస్థితిని కల్పించినందుకు, ఈ అపచారాన్ని మన్నించమని మా పార్టీ తరఫున అందరం ఆ స్వామిని ప్రార్థించాము అని, ముఖ్యమంత్రి వేసిన నిందలను మన్నించి, రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని ప్రజలందరి తరపున కోరడం జరిగింది అని వారు అన్నారు.మానవత్వం నా మతం అని వైయస్ జగన్ ఎన్నోసార్లు చెప్పారు అని,దేవుడి విషయంలో రాజకీయాలు చేయడం చంద్రబాబు అలవాటే అని,తిరుమల లడ్డు విషయంలో అనవసర రాద్ధాంతం చేస్తున్నారు అని అన్నారు. తిరుమలకు వస్తున్న వైయస్ జగన్‌కు అనేక ఆంక్షలు పెట్టారు అని,అనేక మంది వైసీపీ శ్రేణులకు నోటీసులు ఇచ్చి వెళ్లొద్దంటూ హెచ్చరించారు అని అన్నారు.అడుగడుగునా వైయస్ జగన్ ను అవమానిస్తూనే ఉన్నారు అని,చంద్రబాబు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు అని త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పుతారు అని అన్నారు.దేవుడంటే భయం, భక్తి ఉంటే.. షూస్ వేసుకుని పూజా కార్యక్రమాల్లో నారా చంద్ర



బాబు నాయుడు పాల్గొంటాడా అని అన్నారు.ఒకవేళ టీటీడీలో ఏదైనా తప్పు జరిగి ఉంటే అది చంద్రబాబు హయాంలోనే జరిగి ఉండాలి అని ఈఓ ఒక మాట,బాబు మరో మాట,మాట్లాడటం అందుకు నిదర్శనం అన్నారు. ఖచ్చితంగా ఇలాంటి ఈఓ,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లను దేవ దేవుడే శిక్షిస్తాడు అని అన్నారు.తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం కూటమి ప్రభుత్వం దే అని వైఎస్ఆర్సీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో చల్లా వెంకట నారాయణ ,మాజీ సొసైటీ అధ్యక్షులు పేరం గంగిరెడ్డి,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,సర్పంచ్ రామాంజనేయ రెడ్డి,అర్జున్, నాగప్ప,మాజీ ఎంపీటీసీలు చంద్ర శేఖర్ రెడ్డి, యువ నాయకులు మహేశ్వర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,వెంకట రామిరెడ్డి,విశ్వం, హేమాద్రి రెడ్డి,మధు రెడ్డి,పేర్ల రామసుబ్బారెడ్డి,మాజీ డైరెక్టర్ పేర్ల రమాదేవి, లక్ష్మణ,శ్రీధర్,బస్ సుబ్బారెడ్డి,వేమనారాయణ, ఇ సి మహేశ్వర్ రెడ్డి, సునీల్‌కుమార్, చలమరెడ్డి, శివశంకర్ రెడ్డి, రెడ్డెయ్య, సహదేవ, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

## కేజీ 100 గ్రాముల గంజాయి స్వాధీనం : సిఐ ఎస్.కె. రోషన్

కమలాపురం, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఇన్చార్జి డిఎస్పి రమాకాంత్ పర్యవేక్షణలో కమలాపురం టౌన్ చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయి తాగే అలవాటు ఉన్న వారికి అధిక ధరకు అమ్ముతున్న వారిపై నిగా ఉంచి కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్ పర్యవేక్షణలో ఎస్ఐ ప్రతాపరెడ్డి వారి సిబ్బందికి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో కమలాపురం టౌన్ టిటిడి కళ్యాణ మండపం దగ్గర ఉన్న సుంకులమ్మ గుడి దగ్గర గంజాయిని ఎక్కువ ధరకు అమ్ముతూ ఉండిన దర్గా వీధికి చెందినసోమేశుల నాగార్జునసాగర్ ను రెవెన్యూ అధికారుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి ఒక కేజీ 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కమలాపురం పోలీస్ స్టేషన్లో అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు సిఐ ఎస్ కె రోషన్ తెలిపారు సోమేశుల నాగార్జునసాగర్ చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించుకోవడం కోసం గంజాయిని అక్రమంగా రవాణా చేయడం అమ్మడం వ్యక్తిగతంగా అలవాటు చేసుకుని ఉన్నాడని గతంలో గంజాయి అక్రమంగా తరలిస్తూ కడప జిల్లాలోని మైదుకూరు చిన్నచౌకు పోలీస్ స్టేషన్లలో అరెస్టు కబడి బయలుపై బయటకు వచ్చి తన ప్రవర్తన మార్చుకోకుండా మరో ఇద్దరితో కలిసి 25 గ్రాముల గంజాయిని ఒక ప్యాకెట్‌గా చేసి అమాయకులకు అమ్మి వాటి ద్వారా వచ్చే అక్రమార్చనతో విలాసాలు చేసుకుంటూ సమాజ వినాశనానికి పాటుపడుతున్నాడని తెలిపారు. పోలీస్ శాఖ తరపున ప్రజలకు విన్నవించడమేమనగా తల్లిదండ్రులు వారి పిల్లల మీద శ్రద్ధ చూపి ముఖ్యంగా తల్లిదండ్రులు దూరంగా హాస్టల్లో ఉండి చదువుకునే పిల్లల పట్ల వారి కదలికల పై నిగావుంచి



పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతూ వారి యొక్క భవిష్యత్తు బాగుండేలా శ్రద్ధ వహించాలన్నని తెలిపారు అలానే కమలాపురం సర్కిల్ పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలు అనగా గంజాయి డ్యాంలింగ్ మట్క క్రికెట్ బిటింగ్ ఇసుక అక్రమ రవాణా మద్యం అక్రమ రవాణా సంబంధించిన సమాచారాన్ని 112కు కానీ సి.ఐ 9121100529, ఎస్.ఐ 9121100532 నంబర్లకు తెలియజేయాలని అలా తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడమే కాకుండా పోలీస్‌శాఖ తరపున తగిన పారితోషకము కూడా ఇవ్వ బడునని సిఐ రోషన్ తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి విరాళాలను అందించారని ముద్దనూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాజబాబు తెలిపారు. గతంలో ఇక్కడ ఉపాధ్యాయులుగా పని చేసిన వారు అలాగే గతంలో ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి కోసం దాతలుగా మారి విరాళాలను అందించారని వివరించారు. పాఠశాలకు సౌండ్ సిస్టం ఏర్పాటు జరిగిందని అలాగే విద్యార్థులకు మంచినీటి వసతికి సౌకర్యానికి ఈ విరాళాల ఉపయోగం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా



ప్రధానోపాధ్యాయుడు రాజబాబు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను, చదువుకున్న ఊరును, ఎప్పటికీ మర్చిపోకూడదు అన్నారు. పాఠశాల అభివృద్ధికి విరాళాల రూపంలో సహకారం అందించిన అందరికీ హెచ్ఎం రాజబాబు, సీనియర్ ఉపాధ్యాయుడు మాబు లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కడపలో ప్రపంచ రాబిస్ డే



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో శనివారం , కమిషనర్ వై.ఓ నందన్ ఆధ్వర్యంలో ప్రపంచ రాబిస్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, వీధి కుక్కలకు రాబిస్ ఇంజక్షన్లు ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు, దీనిని అనిమల్ హస్బండ్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టారు. కడప నగరం నందు ఉచిత రాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిపించారు. వీధి కుక్కలకు, స్థానిక కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ అందించడం. రాబిస్ మరియు దాని తీవ్రత, లక్షణాలు, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం. స్థానిక వెటర్నరీ డాక్టర్ల ద్వారా వివరణాత్మకమైన ఉపన్యాసాలు. రాబిస్ పై అవగాహన పెంచడం కోసం విద్యుత్తు పదార్థాలు, బ్రోచర్లు మరియు ఫ్లైయర్లు పంపిణీ చేయడం. పిల్లల కోసం రాబిస్ నివారణపై ప్రశ్నోత్తరాల సదస్సులు మరియు ఆటలు నిర్వహించడం.కుక్కలకు శ్రేయస్సు గురించి సమాచార బోర్డులు ఏర్పాటు చేయడం. స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం. కమిషనర్ అన్నారు. "రాబిస్ నివారణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం. మన కడప నగరాన్ని రాబిస్ దృష్ట్యా పరిశుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# తిరుమల లడ్డు పవిత్రత పై బురద చల్లడం కూటమికి తగదు

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

యర్రగుంట్ల,మేజర్‌న్యూస్: హిందువులకు అతి పవిత్రంగా భావించే తిరుమల లడ్డుపై బురద చల్లడం కూటమి ప్రభుత్వానికి తగదు అని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు మూలే సుధీర్ రెడ్డి అన్నారు. ఈరోజు మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



దేవస్థానం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన చంద్రబాబు తీరుపై పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసత్య ప్రచారం మానుకొని హిందువులు పవిత్రంగా భావించే లడ్డు పవిత్రతను కాపాడాలని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హామీలను నెరవేర్చాల్సి వస్తుందో అని తిరుమల లడ్డు ప్రస్తావన లేవనెత్తి ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు కొత్త పెన్షన్లు మహిళలకు ఉచిత బస్సు సర్వీసు ప్లీజ్ రిమెంబర్ మెంట్ తదితర పథకాలన్నీ అమలు చేస్తామని చెప్పి కూటమి ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కేవలం వైఎస్ఆర్సిపి నాయకులపై బురదల్లే విధంగా పనిగా పెట్టుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుంగ వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు జక్కు చెన్న కృష్ణారెడ్డి, వై రాజారెడ్డి, పెద్దన్న పాడు సాంబశివరెడ్డి నాతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.,

# హ్యూమన్ రైట్స్ నియోజకవర్గ మహిళా చైర్మన్‌గా రాణెమ్మ ఎంపిక



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంకు చెందిన అన్నపురెడ్డి రాణమ్మకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ఇండియా జమ్మలమడుగు నియోజకవర్గ మహిళా చైర్మన్ గా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు తాళ్లూరి ప్రసన్నకుమార్ నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రాణమ్మ మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని మరియు జిల్లాలో, రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు అణగారిన వర్గాల ప్రజలకు జరిగే ఇబ్బందులకు వారి తరఫున. నిలిచి హ్యూమన్ రైట్స్ ద్వారా సంబంధిత అధికారులు, నాయకులతో పోరాడి వారికి న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే స్కూలు, కాలేజీలలో చదువు కునే విద్యార్థులపైజరుగుతున్న అఘాయిత్యాలపై రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ మహిళా చైర్మన్ గా నాపై నమ్మకంతో నన్ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర కమిటీ నాయకులు అన్నబోయిన గురుమూర్తి యాదవ్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తమాస్ భాస్కర్ బాబు, సీనియర్ న్యాయవాది కుంటుమల్ల రామ మోహన్, ఎస్సీ సెల్ చైర్మన్ దారా ఓబులేసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యమైన ఆహారం అందించకపోతే జరిమానా

### కడప ఫుడ్ సేఫ్టీ అధికారిణి డాక్టర్ హరిత



వేంపల్లె, మేజర్‌న్యూస్: ట్రిపుల్ ఐటీల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకపోతే జరిమానా విధిస్తామని కడప ఫుడ్ సేఫ్టీ అధికారిణి డాక్టర్ హరిత హెచ్చరించారు. శుక్రవారం ఆమె ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలోని మెస్‌లను సందర్శించారు. అనంతరం విద్యార్థులకు ఎలాంటి బియ్యం వండిపెడుతున్నారో.. స్వయంగా పరిశీలించారు. ట్రిపుల్ ఐటీ మెస్ యాజమాన్యం రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, నాసిరకం భోజనాన్ని విద్యార్థులకు వండి పెడుతున్నట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు తదుపరి ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారిణి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీని సందర్శించి, పరిశీలించారు. మొత్తం 8 మెస్సులను నుంచి ఆమె బియ్యాన్ని శాంపిల్ తీసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో రాజీపడోద్దని, ఈవిషయమై ప్రభుత్వం సీరియస్ గా ఉందని హెచ్చరించారు. డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, చీఫ్ మెస్ కోఆర్డినేటర్ రాము, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ వెంకటేష్, బధ్రత అధికారి శరవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

### మండల పరిషత్ అధికారిని జయశ్రీ



వల్లూరు మేజర్ న్యూస్ లబ్ధిదారులు పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని వల్లూరు మండల పరిషత్ అధికారిని జయశ్రీ అన్నారు, మండల పరిధిలోని దిగువపల్లెలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో పక్కా గృహ లబ్ధిదారులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పీఎంఏవై. 1.0 కింద మంజూరైన గృహాలకు 2025 మార్చి చివరి వరకు మాత్రమే ప్రభుత్వం నిధులు అందిస్తుందని తెలిపారు, కావున అంతకు లోపు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, ఏపీవో సుధారాణి, ఏపీఎం శైలజా దేవి, దిగువపల్లి టిడిపి నాయకుడు సుధా మదన్ మోహన్ రెడ్డి, సుధా రమణ రెడ్డి, శివారెడ్డి, ఓబుల్ రెడ్డి, శివకిషోర్ రెడ్డి డ్వాక్రా మహిళలు, హౌసింగ్ సిబ్బంది ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక మంత్రిచే ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న బాలగొండ గంగాధర్

కడప కల్చరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర పర్యాటకశాఖ నుంచి 2024 సంవత్సరానికిగాను ఉత్తమ పర్యాటక రచయితగా కడపకు చెందిన చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్‌కు ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేసింది. శుక్రవారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రత్యేక సభలో ఆయన రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ద్వారా ఈ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ గౌరవ అతిథిగా హాజరయ్యారు. గంగాధర్‌కు అవార్డు దక్కడం పట్ల జిల్లాకు చెందిన పలువురు పర్యాటకాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# మన ఇల్లు మన కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చేపట్టిన మన ఇల్లు మన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రాముడు శనివారం మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వి. వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్. హాఫీ జుల్లా హాజరయ్యారు.చైర్మన్ గారు మాట్లాడుతూ పి.యం.ఏ.వై. 1.0లో మంజూరైన ఇళ్ల లో అసంపూర్తిగా వున్న ఇళ్లను ఈ క్రింది విషయాలను తెలియపరచి పూర్తి చేయుటకు కార్యోన్ముఖులను చేయడం.ఈ స్కీం ద్వారా మంజూరైన ఇళ్లను తదుపరి తదుపరి స్కీంకు మార్చడానికి వీలుకాదు. ఈ స్కీం ద్వారా కూడా 31.3. 2025.వరకే కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది.ప్రజలు ఈ విషయాలను గమనించి గృహ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు,హౌసింగ్ సిబ్బంది మరియు ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మానవ సౌభాగ్యానికి పరిశుభ్రతే సోపానం

### విశ్రాంత డిఎంహెచ్ఓ డాక్టర్ గుణశేఖర్



వేంపల్లె మేజర్ న్యూస్: మానవ సౌభాగ్యానికి పరిశుభ్రతే సోపానం అని విశ్రాంత డిఎంహెచ్ఓ డాక్టర్ గుణశేఖర్ అన్నారు. శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు పరిసరాల శుభ్రత, ఆహార పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. అలాగే గ్రామ, పట్టణాల్లో, పరిసర, వ్యక్తిగత పరిశుభ్రతను హరించే కారణాలను వివరించారు. స్వచ్ఛతా హీ సేవా మీద విధ్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఇంఛార్జి హెచ్ఎం గురునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డకు డాక్టరేట్ ప్రధానం



గోపవరం, మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో జియా లజీ విభాగంలో పరిశోధక విద్యార్థిని బద్వేల్ నివాసి దళిత నాయకులు ఒ ఎస్ వి ప్రసాద్ మంజులమ్మ గార్ల కుమార్తె అయిన ఒద్దే పోగు విజయ కుమారి కి డాక్టరేట్ ప్రధానం చేశారు ఇంటిగ్రేటెడ్ హైడ్రోజియాలాజికల్ అండ్ జియో ఫీజికల్ స్టడీస్ ఆఫ్ పెద్దవంక వాటర్ ఏరియా గద్వాల డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్ ఇండియా అనే అంశంపై పరిశోధన చేసి ఆ అంశంపై శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ జియాలజీ అధ్యాపకులు ప్రొఫెసర్ డాక్టర్ పి మధు మార్గదర్శకత్వంలో పరిశోధన చేసి సమర్పించినందుకు ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు సి ఈ దామ్లా నాయక్ తెలిపారు. ఒద్దే పోగు విజయకుమారి కి డాక్టరేట్ రావడం పట్ల బద్వేల్ ప్రాంతంలోని దళిత సంఘ నాయకులు ప్రజా సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు దళిత బిడ్డ అయినటువంటి విజయ్ కుమారికి మరెన్నో పథకాలు సాధించాలని వారు కోరారు.

# ఘనంగా వరల్డ్ రేబిస్ డే



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప నగరంలో శనివారం మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్,నాగరాజు పేట నందు వరల్డ్ రేబిస్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు విద్యార్థి విద్యార్థినులకు రేబిస్ వ్యాధి అనేది చాలా ప్రమాదకరమైన వ్యాధి, ఇది వీధి కుక్కలు, పిల్లులు మరియు ఇతర జంతువులు కరవడం వలన మనుషులకు సంక్రమిస్తుందని, జంతువులు కరిచినప్పుడు గాయాన్ని 15 నిమిషాల పాటు మంచి నీటితో శుభ్రపరచాలి అని,వెంటనే ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ రేబిస్ వ్యాక్సిన్ జంతువులు కరిచిన వెంటనే 1డోసు తర్వాత 3,7,14 మరియు 28వ రోజున మొత్తము 5డేసులుగా తీసుకోవలసి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ రమేష్ ప్రోగ్రామ్ ఆఫసర్ ఖాజా మొహిద్దిన్ ఎపడమాలజిస్ట్, కవిత హెడ్ మిస్టర్స్, సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

### ఎంపీడీవో ముకుంద రెడ్డి



ముద్దనూరు మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం ముద్దనూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముకుందారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల పైన అవగాహనను కలిగి ఉండి, అవి ప్రజలకు చేరువయ్యేందుకు తోడ్పాటు అందించాలన్నారు.ప్రతినెల 1వ తేదీన పెన్షన్ల పంపిణీ, స్వర్ణాంధ్రప్రదేశ్ 2047, స్వచ్ఛత హీ సేవ, విశ్వకర్మ యోజన, ఎస్ డబ్ల్యూ పి సి నిర్వహణ తదితర వాటి పైన అవగాహన కల్పించారు. తగు సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల విస్తరణాధికారి వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సీఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ :పోరుమామిళ్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ముగ్గురు లేదా నలుగురు కలిసి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని, హెల్మెట్ ధరించని వారిని, అలాగే లైసెన్స్ పత్రాలు లేనివారి వాహనాలు తనిఖీ చేసి జరిమానా విధించడం జరిగింది.

# లడ్డు తప్పిదం టిడిపిదే

## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ తిరుమల తిరుపతి దేవస్థానంలో దైవ ప్రసాదం లడ్డును తెలుగుదేశం పార్టీ నాయకులు అపవిత్రత జరిగిందని లేని పోని రాద్ధాంతం చేయడం అత్యంత దిగజారుడు పని అని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం రాష్ట్ర వైసీపీ అధిష్టానం పిలుపుమేరకు రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా కొరముట్ల శ్రీనివాసులు ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి లు మాట్లాడుతూ అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రజాదరణ ఓర్వలేక పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల లడ్డును రాజకీయం చేయడం వారి నీచమైన మత్సత్వానికి నిదర్శనమని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి నప్పటి నుండి పూర్తిస్థాయిలో వైసీపీపై ప్రత్యక్ష పరోక్ష దాడులు చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్క సమాజ పౌరుడికి పౌరులకు తెలుసని ఈ విషయాన్ని అధికార పార్టీ గుర్తు పెట్టుకోవాలని వారు విమర్శించారు. పూర్తిస్థాయిలో ఇదే విధానాన్ని కొనసాగిస్తే ప్రజల్లో తిరుగుబాటు తప్పదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, కవితా చెంగల్రెడ్డి, దార్ల చంద్రశేఖర్, నాయిని హరికృష్ణ రెడ్డి, ఆర్ వి రమణ, మల్లు కృష్ణారెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి, దొంతి రెడ్డి సుబ్బమ్మ, రమణారెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, కరిముల్లా, ముజీబ్, కోడూరు మస్తాన్, అనంతరాజుపేట షఫీ తోపాటు పుల్లంపేట నాయకులు దార్ల రామ





నాథం, విజయ్ కుమార్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. అనంత రాయపేట తూర్పుపల్లిలో: రైల్వే కోడూరు మండలంలోని తూర్పుపల్లిలో వైసీపీ సీనియర్ నేత పంజం సుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి గ్రామస్తులతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఏదో ఒక నెపంతో దూషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి రత్తమ్మ, చంద్రయ్య, ఆగేపాటి రంగారెడ్డి, రవీంద్రారెడ్డి, రాజమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మల్లికార్జున రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 117 జయంతి వేడుకలు




రాజంపేట, మేజర్ న్యూస్ స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్‌సింగ్ జయంతి వేడుకలను రాజంపేట పట్టణంలోని జూనియర్ కళాశాలలో శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బరాయుడు మరియు పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర ఉపా ధ్యాయులు కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్ననాటి నుండే స్వాతంత్ర ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడని నా ప్రాణం నా జీవితం దేశంకే అంకితం చేశారు అన్నారు. నా నెత్తురు వృధా కాదు అంటూ అప్పట్లోనే ఆయన దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చేరగని ముద్ర వేసుకున్నారుబ్రిటీష్ సామ్రా జ్యవాదులు అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కి విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను ఉరితీసే ముందు ఉరికొయ్యలను సైతం వారు ముద్దాడారని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతి రేకంగా, దోపిడీ, పీడన లేని సమాజం కోసం ఉరికంబం ఎక్కి దేశం కోసం తమ ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ అమరత్వాన్ని, పోరాట స్ఫూర్తిని నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి యువతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు పట్టణ కమిటీ సభ్యుడు రామ్‌చరణ్ నాయకులు జహీర్, గుల్ డీప్, యాగ్నేష్, శివారెడ్డి, శివనాథ్ ఉపాధ్యాయలు మహేష్, నారాయణ పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు

### - ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా ఫ్రెషర్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి రవి కిరణ్ సైంటిస్ట్ ఎన్ఏఆర్ఎల్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితులు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని, అలాగే వివిధ రకాల ఉపాధి అవకాశాల గురించి విశదీకరించారు. కళాశాల డైరెక్టర్ డా.ఎస్.రామలింగారెడ్డి నూతన విద్యార్థులకు స్వాగతం పలికి కళాశాలలో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చునని తెలిపారు. పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎం.రామ్మోహన్ రెడ్డి, ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ కే.సతీష్‌బాబు అధ్యాపకులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం భగత్ సింగ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఐటియుసి నాయకులు జి.కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక వైయస్ఆర్ కాలనీలో భగత్ సింగ్ యువత అధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జి.కృష్ణమూర్తి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం జి.కృష్ణమూర్తి మట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదంలో న్యాయానికి చోటు లేదని బానిసలకు ఊపిరి తీసుకునే స్వేచ్ఛ కూడా వారు ఇవ్వ లేదన్నారు. ప్రజలను అనచి వేయాలని, దోచుకోవాలని హతమార్చాలని అనేక చట్టాలను తీసుకొచ్చి ప్రజలు గళమెత్తకుండా చేశారన్నారు. ఈ పరిస్థితిలో ప్రజలకు త్యాగం మాత్రమే మనల్ని అణచివేత నుండి రక్షించుకోగలమని దేశం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణాలర్పించిన యువ నాయకుడు భగత్ సింగ్ అని కొని యాడారు. యువత ఆయన అడుగుజాడల్లో నడుచుకుని సన్మార్గంలో దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భగత్ సింగ్ యువత మురళి, కిరణ్ కుమార్, హరీష్, కౌషిక్, మాధవ, శ్రీహరి పాల్గొనారు.

# ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే ఆకేపాటి ప్రత్యేక పూజలు



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట నియోజకవర్గంలోని మన్నూరు వద్ద గల ఎల్లమ్మ తల్లి ఆలయంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి అధిష్టానం పిలుపు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న పాపాలు ప్రజలకు తగలకుండా ఉండేలా వైసిపి నాయకులతో కలిసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించామన్నారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు వడ్డే రమణ మిరియాల సురేఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా, భగత్ సింగ్ జన్మదినం



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బావికాడపల్లిలో ఈరోజు గుర్రం జాషువా, భగత్ సింగ్ జన్మదినము ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సాంబశివ రావు మాట్లాడుతూ గుర్రం జాషువాక తెలుగు కవి అని తన అపారమైన జ్ఞానంతో కులవ్యక్ష పోరాటం ద్వారా కవిత్వాన్ని రాశాడని ఇతనిని మిలీనియం కవి అని పిలుస్తారని తెలియజేయడం జరిగింది. భగత్ సింగ్ ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుడని భరతమాత దాస్య సృంకలాల విముక్తి కై ప్రాణాలు తృన ప్రాయంగా అర్పించిన వీరుడని,ఇతను ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది భగత్ సింగ్ అని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శాంతకుమారి, అప్రెంటిస్ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మవరం గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బొమ్మ వరం గ్రామంలో పలుచోట్ల వీధుల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని విద్యుత్ తీగల ద్వారా ప్రమాదాలు సంభవించు అవకాశం ఉందని గ్రామ ప్రజలు టిడిపి యువ నాయకులు గడ్డం చెంగల్ రాజు ద్వారా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డికి తెలపగా సానుకూలంగా స్పందించిన రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రూపానందరెడ్డి సూచనల మేరకు అవసరమైన ప్రతిచోట త్వరితగతను గ్రామ వీధులలో నూతన విద్యుత్ స్తంభాలు వేయడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మ వరం గ్రామం టిడిపి యువ నాయకులు గడ్డం చంగల్ రాజు మాట్లాడుతూ ముక్కారం రూపానంద రెడ్డి సాయి వికాస్ రెడ్డి ఆశీస్సులతో బొమ్మవరం సిరిగి రాచపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు నాటించడం జరిగిందని కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు కార్యక్రమంలో చెంగల్ రాజు సిరిగి రాచపల్లి తెలుగుదేశం నాయకులు సుధాకర్ రాజు కృష్ణంరాజు తెలుగుదేశం నాయకులు గ్రామపెద్దలు పాల్గొనడం జరిగింది

# మా పెద్దన్న నుంచి ప్రాణహాని ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా మా అన్నలకు ఎవ్వరికి రిజిస్ట్రేషన్ చేయవద్దని రికార్డులు చూపించడంతో అందుకు సబ్ రిజిస్ట్రార్ అన్ని రికార్డులు పరిశీలించి చేయమని హామీ ఇచ్చారని బాధితుడు తెలిపారు. శనివారం నాడు లక్కిరెడ్డిపల్లె హెడ్ కానిస్టేబుల్ తనకు ఫోన్ చేసి లక్కిరెడ్డి పల్లెకు రావాలని చెప్పారని తెలిపారు. కొద్ది సేపటి తర్వాత మళ్లీ ఫోన్ చేసి గాలివీడు పోలీసు స్టేషన్ కు రావాలని చెప్పడం జరిగిందన్నారు. నేను ఎస్పీకి ఫిర్యాదు చేసి వస్తానని చెప్పడంతో ప్రస్తుతం రావద్దని, మీ అన్నలు ఎప్పుడు వస్తే అప్పుడు రావాలని చెప్పారని తెలిపారు. ఈ విధంగా తనను పోలీసులు వేధిస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా తన పెద్ద అన్న పాల్ భాస్కర్ నేను ఇతరుల దగ్గర డబ్బులు తీసుకున్నట్లు ఫోర్జరీ సంతకాలు చేయించి చెక్ బ్రౌన్స్ చేస్తానని బెదిరిస్తున్నారని తెలిపారు. శనివారం ఎస్పీ కలవడానికి వీలు లేకపోవడంతో మళ్లీ సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని మీడియాకు వివరించారు. తన అన్నలు, చెల్లెళ్ల నుంచి నాకు ప్రాణ హానీ ఉందని వారి నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# హోంమంత్రి వంగలపూడి అనితను కలిసిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఇటీవల ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టరుగా ఎంపికైన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ శనివారం మంగళ గిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం నందు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ హోంమంత్రి అనిత తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని, అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మహిళా అభ్యున్నతికి పెద్దపేట వేస్తున్నారని, రాజకీయంగా పదవులు కేటాయించి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని,ప్రస్తుతం సివిల్ సప్లయ్స్ స్టేట్ డైరెక్టరుగా బాధ్యతలు అప్పగించారన్నారు.మున్ముందు మరింత కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# హ్యాండ్ బాల్ అండర్ -17 బాలబాలికల ఎంపికలు పూర్తి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ అండర్-17 బాలబాలికల సెలక్షన్స్ మదనపల్లి బీటీ కళాశాల మైదానంలో శనివారం జరిగాయి.ఇందులో జిల్లా నలుమూలల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.వీరిలో ప్రతిభ చూపిన బాలికలు-16,బాలురు -26 మంది విద్యార్థులను ఎంపిక చేశామని స్కూల్ గేమ్స్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి వసంత తెలిపారు.వీరు త్వరలో రాజమండ్రిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ అసిస్టెంట్ సెక్రటరీ నాగరాజ,క్రీడా భారతి అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్,నరేష్ బాబు,వ్యాయామ ఉపాధ్యాయులు అజీమ్, శివ, భద్రయ్య, పార్థ సారధి,కిరణ్, రెడ్డి ప్రసాద్, క్రిస్టీ, రియాజ్ పాల్గొన్నారు.

**ఎంపికైన బాలికలు :** గ్రీష్మ, ప్రణతి, హర్షిత, లక్ష్మి, సుప్రియ, భావన, ఫర్హాన, రెడ్డి, రాణి, దివ్య, తన్మయ, హేమశ్రీ, సమీరా, మహేశ్వరి, ఇందు, హేమ నందిని, భావన, స్టాండ్ బైలుగా మంజుల, పద్మజ, నిత్య, సౌమ్య, దీప్తి ఎంపికయ్యారు.

**బాలురు :** నవీన్ కుమార్, తంగరాజు,యోగేశ్వర్,షారూక్ ఖాన్, రంజిత్, త్రివిక్రమ్, తేజసాయి రెడ్డి, సమీర్,అనీష్ అంద్రస్, జీవన్ కుమార్,పార్థివ్ సాయి, రాకేష్, జ్యోతి ప్రకాష్,రెడ్డి ప్రసాద్, జితేంద్ర, కుషి స్టాండ్ బైలుగా సుబ్రమణ్యం,గౌతం,మున్నా ఖాన్ ఎంపికైయ్యారు.

# వాల్మీకుల అభ్యున్నతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి

## - వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరిక్రిష్ణ డిమాండ్

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఐదేళ్ళకు ఒకసారి ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చోటు కల్పించడంలో మాత్రం ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వాల్మీకి మహాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరిక్రిష్ణ విమర్శించారు.శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వాల్మీకి మహాసేన నాయకులతో కలసి ముత్తరాశి హరిక్రిష్ణ మాట్లాడుతూ యావత్ భారతదేశంలో వాల్మీకులను ఎస్టీ,ఎస్సీలుగా గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని వివరించారు.రాష్ట్రంలో రాజకీయ లబ్ది కోసం పాలకులు వాల్మీకులను విభజించి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ఎన్ని పోరాటాలు చేసిన పాలకులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సత్యపాల్ కమిటీ ద్వారా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామికి కట్టుబడి ఎలాంటి నిబంధనలు లేకుండా ఎస్టీ జాబితాలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇకపై ఎవరైతే వాల్మీకులకు అండగా నిలుస్తారో వారికే సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.వాల్మీకులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మంత్రి పదవులు ఇవ్వడం తోపాటు నామినేటెడ్ పదవులలోనూ వాల్మీకులకు అధిక బాగం కేటాయించాలని కోరారు.అభివృద్ధికి దూరంగా ఉన్న వాల్మీకుల సామాజిక,ఆర్థిక ఎదుగుదలకు చంద్రబాబునాయుడు




నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.వృత్తి పరంగా ఎలాంటి ఆధారం లేక తీవ్ర ఇబ్బందులలో వున్న వాల్మీకులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుదర్శన్ బాబు,వాల్మీకి నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, వేణుగోపాల్, రామాచార్లపల్లి విజయ్,చిప్పిలి చెంద్రాయప్ప,జిల్లా నాయకులు మిద్దింటి రవి,రాగిమాకులపల్లి శీనాలు పాల్గొన్నారు.

# టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగానికి తగిన ప్రాధాన్యతనివ్వండి

## - సీఎం చంద్రబాబుకి సుబ్రహ్మణ్యం రెడ్డి విజ్ఞప్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : నామినేటెడ్ పదవుల్లో టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగానికి ప్రాధాన్యతనివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేసినట్లు విభిన్న ప్రతిభావంతుల విభాగం రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నామినేట్ పదవులు భర్తీ చేస్తున్న వేళ మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. అదేవిధంగా మదనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పదవిని విభిన్న ప్రతిభావంతుల కోటాలో కేటాయించాలని కోరడం జరిగిందన్నారు.ఇందుకు ముఖ్యమంత్రి స్పందిస్తూ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతనిస్తామని, పార్టీకి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకొని విభిన్న ప్రతిభావంతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# క్రమశిక్షణ కలిగిన విద్యార్థి భావితరాలకు ఆదర్శం

## ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా




కమలాపురం, మేజర్‌న్యూస్: శనివారం స్థానిక కమలాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉద యం ఏకలవ్యా ఫౌండేషన్ సహకారంతో "వంటింట్లో వాడే పదార్థాల ప్రయోజనాలు" అంశంపై జరిగిన ప్రాజెక్టు పని పోటీ నిర్వహిం చారు.అందులో విజేతలైన విద్యార్థులకు జిల్లా టిడిపి మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాషా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మనిషికి నశించని ఆభరణమని ప్రతి విద్యార్థి పోటీ తత్వంతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. రాబోవు 10వ తరగతి పరీక్షలలో కూడా ప్రతి వి ద్యార్థి బాగా చదివి మండల టాపర్లుగా నిలిచి స్కూలుకు తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని ప్రతి విద్యార్థి ఏదో క్రీడలో నైపుణ్యం సాధిం చాలన్నారు అదేవిధంగా ఇటీవల కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మండలం టాపర్‌గా నిలిచిన పునిత్ కు మార్ రెడ్డికి రూ.1500, మూడవ స్థానంలో నిలిచిన జహీర్,అశ్వాక్ లకు రూ.600 బహూకరించారు. అందుకు ప్రిన్సిపల్ శ్రీమతి ఖాజా పర్వీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు సాయి కుమార్, జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి,రాఘవ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామిగుడిలో వైసీపీ నాయకులు పూజలు

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని వైసీపీ నాయకులు గురువిరెడ్డి,రామకృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి నారాయణ, ఆధ్వర్యంలో శనివారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్న కేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం పై తప్పుడు ఆరోపణలు చేయడం సీఎం చంద్రబాబు తగదు అన్నారు.. చెప్పిన సూపర్ పిక్స్ పథకం అమలు చేయలేక ప్రజలను తప్పుదారి పట్టించేందుకే కొత్త నాటకం సృష్టిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పై బురద చల్లడం మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పగిడి థామస్ సింగరయ్య పులి వీరారెడ్డి రమణ రామ య్య వెంగళరెడ్డి భాషా, శ్యాము, బాలకృష్ణ, వెంకటరెడ్డి, షరీఫ్, పప్పిరెడ్డి, మోహన్ రెడ్డి,సుబ్బారెడ్డి వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## వాహనదారులు తప్పక నిబంధనలు పాటించాలి :ఎస్ఐ నవీన్



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో వాహనదారులు తప్పక నియమ నిబంధనలను తప్పక పాటించాలని ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష జరిమానా తప్పదని రైల్వే కోడూరు ఎస్సై నవీన్ తెలియజేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల పట్టణంలో వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. వాహనదారులు లైసెన్సు ఆర్ సి తప్పక ఉంచుకోవాలని హెల్మెట్ కూడా వాడి ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైతన్య సంస్థలో ఘనంగా భగత్ సింగ్ జయంతి




మదనపల్లె,మేజర్ న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్ ప్రిన్సిపాల్ ఏ.కవిత రాణి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.ముత్తు ఆంగ్లమాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు చిన్నారులు భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్నం గిరిజమ్మాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశం కోసం ఉరికంభం ఎక్కారని,అతిచిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మన పాఠశాలలోని విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడుస్తూ నవభారత నిర్మాణానికి పునాదులు వేస్తారని ఆశీర్వదించారు.అనంతరం ప్రిన్సిపాల్ మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరుడు,స్వాతంత్ర సమరయోధుడు ధైర్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు నాన్ టీచింగ్ బృందం పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించి మానసిక ఉల్లాసం పొందాలని ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలతోపాటు మండలానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఛైర్మన్ శివ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. శనివారం తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో స్కూల్ కమిటీ ఛైర్మన్ మ్యూజికల్ శివ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సారథ్యంలో పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఈఓ ఆర్డి దిలీప్ కుమార్‌నాయక్, నరసింహులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌కు సీఐటీయూ వినతిపత్రం



రాజంపేట మేజర్ న్యూస్ మునిసిపల్ కార్మికుల సమస్యలపై ఈ నెల 30వ తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమంపై వెళుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావుకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం కార్మికులకు సంబంధించిన పలు సమస్యలపై కమిషనర్ తో చర్చించినట్లు రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, లక్ష్మీదేవి, ప్రసాద్, సురేష్, ఎం.రమణ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు

### మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలోని అర్హులైన ప్రతి నిరు పేదకు కూటమి ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తంబళ్లపల్లె మోడల్ స్కూల్ లేఅవుట్లో ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ ఏఈ సుజాత లేఔట్‌లో మంజూరైన పక్క ఇండ్లు చెల్లించిన బిల్లుల వివరాలు చెల్లించాల్సిన బిల్లుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా గతంలో పెండింగ్‌లోని బిల్లులు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పక్క ఇంటికి రూ1.80 లక్ష కేటాయించగా మా మంచి ప్రభుత్వం రూ నాలుగు లక్షల వరకు ఇస్తున్నట్లు టిడిపి నాయకులు చెప్పారు. కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, ఏఈ హరినాథ్, ఏపిఓ అంజనప్ప,పురుషోత్తం, సిద్దమ్మ, బేరి శ్రీనివాసులు, సామిరెడ్డి, సోమశేఖర్, నరసింహులు, శంకర్ రెడ్డి, మల్లికార్జున, రామాంజులు, సుధాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## వెలుగు సంస్థలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మరియు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఫర్ ఒల్డర్ పర్సన్స్ వారి ఆదేశాలు మేరకు శనివారం వెలుగు కార్యదర్శి ఉదయ్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమం నిర్వహించడమైంది.ఇందులో భాగంగా సిబ్బంది వెలుగు సంస్థ పరిసరాల పరిశుభ్రతతో సంస్థలోని చెత్తను, చుట్టుపక్కల చెత్తను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత మన లక్ష్యమని,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,సిబ్బంది అందరూ స్వచ్ఛత హి సేవ,పరిశుభ్రత ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు.సంస్థ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి చెత్తను చెత్తకుండీలో వేయడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ మెంబెర్స్, ప్రజలు, వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి, ఈసీ మెంబెర్ యం.సుజాత,సోషల్ వర్కర్ ఎం.గీత, వార్డెన్ స్వీటీ, సిబ్బంది, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల ప్రభుత్వం నెరవేరుస్తుంది

### తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు మదన్మోహన



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ మదన్మోహన్ పేదవారి సొంత ఇంటి కల ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. శనివారం నాడు లక్కిరెడ్డిపల్లి వెలుగు స్కూలు ప్రాంతంలో హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులకు మన ఇల్లు మన గౌరవం అవగాహన సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల ఉంటుందని లబ్ధిదారులు ద్వారా నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారు లకు అవసరమైన ఇసుక సిమెంటు కడ్డీలు అందుబాటులో ఉన్నాయని కాలనీకి అవసరమైన నీరు కరెంటు వసతులు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న దని ఎటువంటి సమస్య ఉత్పన్నమైన తమ దృష్టికి తీసుకొని వస్తే మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని కాలనీలో అంతరంగిక రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు 2014 - 19 కాలంలో మంజూరు అయి పూర్తయిన ఇండ్లకు బిల్లులు త్వరలోనే ప్రభుత్వం మంజూరు చేస్తుందని లబ్ధిదారులు డిసెంబర్ నెలలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ జై జనార్దన మాట్లాడుతూ ప్రభుత్వము సొంత ఇంటి కల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నదని లబ్ధిదారులు అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను త్వరితగా పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, మండల అభివృద్ధి అధికారి పట్నాయక్ ఏపీఎం నిరంజన్ కుమార్ ఏపీవో పెంచలయ్య కాంటాక్ట్ రాజు, తెలుగుదేశం పార్టీ మండల ప్రచార కార్యదర్శి విశ్వం పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు నడుంబిగించిన విద్యాశాఖ అధికారులు

### సూర్య దినపత్రిక వార్తకు స్పందన



అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కార్యాలయాల సముదాయంలో ఎంపీడీవో ఎంఈఓ తాసిల్దార్ కార్యాలయాలు పరిసరాలు అపరిశుభ్రత ఎక్కువగా ఉన్నాయని సూర్య దినపత్రిక వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే తక్షణమే స్పందించిన తాసిల్దారు మండల విద్యాశాఖ అధికారులు తమ కార్యాలయాల పరిశుభ్రతకు ప్రాముఖ్యతనిస్తూ చర్యలు తీసుకున్నారు చిట్వేలి మండల ప్రజలు తక్షణమే స్పందించిన తాసిల్దార్ విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే సూర్య దినపత్రిక యాజమాన్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో ముందు జిల్లా ఉందని సూర్య దినపత్రికకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు కానీ ఎంపీడీవో కార్యాలయ అధికారులు తమ కార్యాలయ పరిసరాల వెనుక భాగం అపరిశుభ్రత పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## గృహనిర్మాణ పనులపై లబ్ధిదారులకు అవగాహన

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని మదనపల్లి ఎంపిడిఓ భాను ప్రసాద్ తెలిపారు.శనివారం మదనపల్లి మండలం,బొమ్మనచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్ లేఔట్ నందు లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఎస్ఈ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్,హౌసింగ్ ఏఈ,ఆర్డబ్ల్యూఎస్ డిఈ, ఏపీఎం,ఏపిఓ,పి.ఎస్ మరియు సచివాల సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు చేపట్టడానికి వీలుగా లే ఔట్ నందు రోడ్డు సౌకర్యం,త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గృహ నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేస్తూ ఆలయాల్లో పూజలు

## వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి

వేంపల్లె మేజర్‌న్యూస్: ఏపి సిఎం చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేస్తూ దేవాలయాల్లో పూజలు నిర్వహించినట్లు వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి అన్నారు. శనివారం ఆ పార్టీ పిలుపు మేరకు స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్ద కాలం నుంచి తిరుమల లడ్డుకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. అలాంటి లడ్డూ ప్రసాదాన్ని ప్రతిష్టను సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేసి హిందూ మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. గత పది రోజుల నుంచి తిరుమల లడ్డు తయారీలో కల్తీతో పాటు అవకతవకలు జరిగాయని సిఎం చంద్రబాబు, మంత్రివర్గ సహచరులు విషప్రచారం చేసి కోట్లాది మంది ప్రజలను మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. తిరుమల లడ్డు మీద ప్రజల్లోకి అసత్య ప్రచారం చేస్తూ కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను డైవర్ట్ చేసేందుకు, పవిత్రమైన టువంటి తిరుమల లడ్డుపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. వందరోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలులో వైఫల్యం చెందడంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఇలాంటి చౌకబారు నాటకాలు ఆడుతున్నట్లు వెల్లడించారు. ఆయన చేస్తున్న పాపాలను ప్రక్షాళన చేస్తూ దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



తిరుమల లడ్డు పవిత్రతను కాపాడే విధంగా ప్రధాన అర్చకులచే అభిషేకాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ కన్వీనర్ మునీర్, యువజన కన్వీనర్ రవిశంకర్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ జగన్నాథ్ రెడ్డి, ఎంపీటీసీలు కటిక చంద్ర, మణిగోపాల్ రెడ్డి, బాబాషరీఫ్, భారతి, కొండయ్య, నాయకులు రామగంగిరెడ్డి, రెడ్డయ్య, ప్రసాద్ రెడ్డి, నరసింహగౌడ్, నిసార్, మస్తాన్ రెడ్డి, అంజి, సాగర్ రెడ్డి, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి మండలం పూజ కార్యక్రమం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : సింహాద్రి పురం శ్రీవేణుగోపాల స్వామి ఆలయం లో శనివారం మండల ఆరాధన పురస్కరించుకొని విశేష పూజలు చేపట్టారు. తిరుపతికి చెందిన వేద పండితులు శ్రీ పురుషోత్తమ ఆచారులు రంగ నాథ ఆచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హెూమం, పూర్ణాహుతి హెూమం, మహా మంగళ ఆర్తి, అనంతరం శ్రీ రుక్మిణి, సత్య భామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి, కళ్యాణం తదుపరి, స్వామివారి ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ప్రదర్శన అనంతరం అన్నప్రసాద వితరణ తీర్థప్రసాద పంపిణీ జరగనున్నది. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్

## భగత్ సింగ్ జయంతి సందర్భంగా ప్రత్యేకం

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : భగత్ సింగ్ పంజాబీ జాట్ సిక్కు కుటుంబంలో 28 సెప్టెంబరు 1907న పంజాబ్‌లోని లియాల్‌పూర్ జిల్లాలోని బంగా గ్రామంలో అప్పటి బ్రిటిష్ ఇండియా, నేటి పాకిస్తాన్‌లో జన్మించాడు. విద్యావతి, ఆమె భర్త కిషన్ సింగ్ సంధులకు జన్మించిన ఏడుగురు పిల్లలలో-నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలలో అతను రెండవవాడు. భగత్ సింగ్ తండ్రి, అతని మేనమామ అజిత్ సింగ్ ప్రగతిశీల రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు, 1907లో కెనాల్ వలసరాజ్యాల బిల్లు చుట్టూ జరిగిన ఆందోళనలో, తరువాత 1914-1915లో జరిగిన గదర్ ఉద్యమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్ పంజాబ్‌లోని జుల్లుందూర్ దోయాబ్ జిల్లాలో స్థిరపడిన సంధు జాట్ల పెటీ-బూర్జువా కుటుంబంలో పెరిగాడు. అతను భారత జాతీయ ఉద్యమం యొక్క రెండు నిర్ణయాత్మక దశల మధ్య జోక్యం చేసుకోవలసిన తరానికి చెందినవాడు - లాల్-బాల్-పాల్ యొక్క 'ఉగ్రవాదం' దశ, అహింసాత్మక సామూహిక చర్య యొక్క గాంధీ దశ. 1923లో, భగత్ సింగ్ నేషనల్ కాలేజీ, లాహెూర్‌లో చేరాడు, దీనిని లాలా లజపత్ రాయ్, భాయ్ పర్మానంద్ స్థాపించారు మరియు నిర్వహించారు. స్వదేశీ ఆలోచనను విద్యా రంగానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థలకు ప్రత్యామ్నాయంగా కళాశాలను ఏర్పాటు చేశారు. 1924లో కాన్పూర్‌లో, ఒక సంవత్సరం ముందు సచీంద్ర నాథ్ సన్యాల్ ప్రారంభించిన హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో సభ్యుడు అయ్యాడు. అసోసియేషన్ యొక్క ప్రధాన నిర్వాహకుడు చంద్ర శేఖర్ ఆజాద్,భగత్ సింగ్ అతనికి చాలా సన్నిహితుడు. హెచ్‌ఆర్‌ఏ సభ్యుడిగా ఉన్నప్పుడే భగత్ సింగ్ ఫిలాసఫీ ఆఫ్ ది బాంబ్‌ను తీవ్రంగా పరిగణించడం ప్రారంభించాడు. విప్లవకారుడు భగవతి చరణ్ వోహ్రా ఫిలాసఫీ ఆఫ్ ది బాంబ్ అనే ప్రసిద్ధ వ్యాసం రాశారు. బాంబు యొక్క తత్వశాస్త్రంతో సహా, అతను మూడు ముఖ్యమైన రాజకీయ పత్రాలను రచించాడుబీ ఇతర రెండు నౌజవాన్ సభ యొక్క మానిఫెస్టో, యొక్కసాయుధ విప్లవం బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో పోరాడటానికి ఏకైక ఆయుధంగా అర్థం. 1925లో, భగత్ సింగ్ లాహెూర్‌కు తిరిగి వచ్చాడు మరియు మరుసటి సంవత్సరంలో అతను, అతని సహచరులు నౌజవాన్ భారత్ సభ అనే మిలిటెంట్ యువజన సంస్థను ప్రారంభించారు. ఏప్రిల్ 1926లో, భగత్ సింగ్ సోహన్ సింగ్ జోష్‌తో పరిచయాన్ని ఏర్పరచుకున్నాడు. అతని ద్వారా పంజాబీలో కీర్తి అనే మాసపత్రికను తీసుకువచ్చిన 'వర్కర్స్ అండ్ పెసెంట్స్ పార్టీ'తో పరిచయం ఏర్పడింది. మరుసటి సంవత్సరం భగత్ సింగ్ జోష్‌తో పని చేసి కీర్తి సంపాదకవర్గంలో చేరాడు. 1927లో, విద్రోహి (తిరుగుబాటు) అనే మారుపేరుతో వ్రాసిన కథనానికి నిందితుడైన కాకోరి కేసుతో సంబంధం ఉన్న ఆరోపణలపై అతను మొదట అరెస్టయ్యాడు .1928లో, భగత్ సింగ్ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ పేరును హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌గా మార్చారు. 1930లో, ఆజాద్‌పై కాల్పులు జరిగినప్పుడు, హెచ్‌ఎస్‌ఆర్ఏ కూలిపోయింది. పంజాబ్‌లో దాని స్థానంలో నౌజవాన్ భారత్ సభ వచ్చింది. లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకోవడానికి , భగత్



సింగ్ మరియు అతని సహచరులు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఎ. స్కాట్ హత్యకు పథకం వేశారు. అయితే, విప్లవకారులు పొరపాటున సాండర్స్‌ను చంపారు. ఈ సంఘటన లాహెూర్ కుట్ర కేసు (1929)గా ప్రసిద్ధి చెందింది. 1928లో, సైమన్ కమిషన్ రాకకు వ్యతిరేకంగా లాలా లజపతిరాయ్ ఒక ఊరేగింపుకు నాయకత్వం వహించారు. పోలీసులు క్రూరమైన లాఠీచార్జికి పాల్పడ్డారు, ఇందులో లాలా లజపత్ రాయ్ తీవ్రంగా గాయపడ్డారు, తరువాత మరణించారు. ప్రజా భద్రత బిల్లు, వాణిజ్య వివాద బిల్లు అనే రెండు అణచివేత బిల్లులను ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ భగత్ సింగ్, బి.కె దత్ ఏప్రిల్ 8 , 1929 న సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబు విసిరారు .వారి కరపత్రం వివరించినట్లుగా, వారి లక్ష్యం చంపడం కాదు, చెవిటివారికి వినిపించడం, విదేశీ ప్రభుత్వానికిదాని నిర్ధంధ్వ దోపిడీని గుర్తు చేయడం.భగత్ సింగ్ బి.కె దత్ ఇద్దరూ ఆ తర్వాత లొంగిపోయారు విచారణను ఎదుర్కొన్నారు, తద్వారా వారు తమ కారణాన్ని మరింత ప్రోత్సహించారు. ఈ ఘటనలో వారికి జీవిత ఖైదు పడింది. అయితే, లాహెూర్ కుట్ర కేసులో జెపి సాండర్స్ హత్య, బాంబు తయారీకి సంబంధించి భగత్ సింగ్ తిరిగి అరెస్టు చేయబడ్డాడు . అతను ఈ కేసులో దోషిగా నిర్ధారించబడ్డాడు మరియు 23 మార్చి, 1931 న లాహెూర్ లో సుఖ్‌దేవ్, రాజ్‌గురుతో పాటు ఉరి తీయబడ్డాడు. ప్రతి సంవత్సరం, స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్ మరియు రాజ్‌గురులకు నివాళిగా మార్చి 23ని 'అమరవీరుల దినోత్సవం' గా జరుపుకుంటారు.

# ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



కలసపాడు మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 80 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 6, 7, 8 తేదీలలో విజయనగరంలో జరిగే ఓక్ జూబ్లీ వేడుకలు మరియు 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి అబ్దుల్లా తెలియజేశారు. కాశినాయన మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నర్సాపురం నందు రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి అబ్దుల్లా మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఖాసిం వల్లి మాట్లాడుతూ రాష్ట్ర మహా సభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా విధానాలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహా సభలలో కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఏపీటీఎఫ్ కార్యకర్తలు,ఉపాధ్యాయులు, విద్యా వేత్తలు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని వారుకోరారు.

# పిడియస్ యూ,పివైఎల్ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పిడియస్ యూ పివై ఎల్ ఆధ్వర్యంలో కడప నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అం కన్న మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలని దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకోనేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు పాలకుల అరాచకా లను బూర్జువా,భూస్వా మ్య , పెట్టుబడి విధానాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ వాళ్లకు తొత్తులుగా వ్యవహరిస్తున్న పాలక ప్రభుత్వాల అనాలో చిత నిర్ణయాల వలన యువతకు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళుతున్నారని మండి పడ్డారు కావున కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత విద్యార్థి లోకం ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా యువజన నాయకుడు ముబారక్ భాష ,పిడిఎస్ యూ నగర నాయకులుగా గాధర్,మ హేష్,చరణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**యువత కు ఆదర్శ ప్రాయుడు భగత్ సింగ్..**

భారత యువత కిశోరం, యువత ఆదర్శ ప్రాయుడు షాహిద్ భగత్ సింగ్ ఆశయాలకోసం భవిష్యత్ ఉద్యమాలు చేయామని పి ఎస్ యు నగర కార్యదర్శి రాంచరణ్, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు.కడప నగరం రవీంద్ర నగరంలోని పద్మశ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ప్రిన్సిపాల్ మాధవి లత చేత పూలమాల వేయించి ఘనంగా నివాళులు అర్పించారు.

# చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించండి స్వామి

## తిరుమల లడ్డుపై అనవసర రాద్ధాంతం తగదు - ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: తిరుమల పవిత్రతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, వేంకటేశ్వరస్వామి యొక్క అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ ప్రసాదాన్ని రాజకీయ దురుద్దేశంతో , అసత్యాలతో, జంతువుల కొవ్వుతో తిరుమల లడ్డు కల్తీ జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో తిరుమలను మరియు తిరుమల లడ్డూ ప్రసాదమును, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేస్తున్న చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అదేశాల మేరకు వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయలు కొట్టి భగవంతుని వేడుకోవడం జరిగిందని ఎమ్మెల్సీ తెలిపారు. పోరుమామిళ్ల లో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వము భగవంతుని పేరు చెప్పి చేస్తున్న పాపాలను ప్రక్షాళన చేయాలని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి భగవంతుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజ కవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంగళ్రెడ్డి, మండల జేసీసీ కన్వీనర్ లో హనుమంతు రెడ్డి,, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి,పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వీరభద్రుడు, బాబు, గంగయ్య, పట్టాభి, శ్రీనివాసుల్ రెడ్డి,ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, గురప్ప, జల్లి చెన్నరాయుడు, వార్డు నెంబర్లు సురేష్, మస్తాన్, యూత్ అధ్యక్షులు చిత్తగిరి ప్రణీత్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి : సిపిఎం



కలసపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో సూపర్ సిక్స్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ మండల కన్వీనర్ పోలయ్య లో డిమాండ్ చేశారు శనివారం నరసాపురం మండల కేంద్రం లో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ జిల్లా కమిటీ సభ్యుల అన్వేష్ మండల కన్వీనర్ పోలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు పెంచుతామన్నారు ఇప్పటికీ అమలు చేయలేదన్నారు మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారు అమలు చేయలేదు అమ్మ ఒడి పథకం అమలు చేయాలన్నారు అదేవిధంగా వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు వీటితో పాటు మరిన్ని సూపర్ సిక్స్ లో రైతులకు 20,000 రైతు భరోసా అమలు చేయాల్సి ఉందన్నారు వీటన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇసుక ఉచితంగా ఇవ్వటంలో తీవ్ర జాప్యం ఏర్పడిందన్నారు నాయకులు కాశినాయన మండలంలో ప్రభుత్వ భూములను అసైన్మెంట్ చట్టపకారంలో ఇవ్వకుండా విచ్చలవిడిగా రాజకీయ నాయకులు రాబందుల వచ్చి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారన్నారు సావిశెట్టిపల్లె ఇటుకలపాడు కత్తెర గండ్ల మూలపల్లె వరికుంట్ల నాయన పల్లె తదితర రెవెన్యూ పొలాలలో వేలాది ఎకరాలు అన్యాకాంతమైనవి ఇతర జిల్లాలో చెందినటువంటి డబ్బున్నటువంటి వాళ్ళు భూములు ఆక్రమించుకున్నారు ఎస్టేట్లో ఏర్పాటు చేసుకున్నారు వాటిని స్వాధీనం చేసుకోవడంలో నూతన ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకోవాలన్నారు వెంటనే రెవిన్యూ సదస్సులో కూడా గుర్తించి ఆ ఎస్టేట్ లన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం కలసపాడు నాయకులు ప్రవీణ్ పోరుమామిళ్ల నాయకులు వీరయ్య కాశినాయన మండల నాయకులు వరికుంట్ల బాబు, లక్ష్మయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కావ్యజగత్తులో విశ్వనరుడు ‘జాషువా’

## డా.. చింతకుంట శివారెడ్డి

కడప ఎర్రముక్కుపల్లె మేజర్ న్యూస్: సమాజానికి ఉపయోగపడే కవిత్వాన్ని అందించిన జాషువా కావ్యజగత్తులో విశ్వనరుడని డా.చింతకుంట శివారెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నవయుగ కవిచక్రవర్తి ‘గుర్రం జాషువా’ 129వ జయంతిని పురస్కరించుకొని ‘గుర్రం జాషువా జీవితం, సాహిత్యం సందేశం’ అనే అంశంపై శనివారం సాహిత్య కార్యక్రమం నిర్వహించింది. ఇందులో ముందు గా సంచాలకులు ఆచార్య జి.పార్వతి, వక్త డా.చింతకుంట శివారెడ్డి, సిబ్బంది, పాఠకులు కలసి జాషువా చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సభకు ఆచార్య జి.పార్వతి అధ్యక్షత వహించారు. ఇందులో ప్రధానవక్త డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యా భ్యాసం నుండే జాషువా అగ్రకు లాల పిల్లల నుండి అవమానాలను ఎదుర్కొనేవాడని, అలా కులంపే రుతో అవమానించిన వారిపై జాషువా తిరగబడేవారని అన్నారు. 1910లో మేరీని వివాహమాడి మిషనరీ పాఠశాలలో మూడు రూపాయల జీతంతో తన వైవాహిక జీవితాన్ని ప్రారంభించిన జాషువా అనేకచోట్ల పనిచేసి చివరకు మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా సేవలందించారన్నారు. అంటరానివాడని హిందువులు దూరంపెడితే, క్రైస్తవుడ్కై ఉండి హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నారని క్రైస్తవులు కూడా జాషువా కుటుంబాన్ని మతం నుండి బహిష్కరించారన్నారు. జాషువా సుమారు 36 గ్రంథాలను, అనేక కవితా ఖండికలను వెలువరించారన్నారు. గబ్బిలం కావ్యంలో దళితులకు ఆలయ ప్రవేశంలేదనే విషయాన్ని తెలియజేస్తూ, వారి ఆవేదనను గబ్బిలంతో కాశీ విశ్వనాథునికి తెలియజెప్పారన్నారు. ఫిరదౌసి కావ్యంలో రచనా సందర్భంలో కవి ఆయా పాత్రలలో లీనమై తాదాత్మ్యంతో వర్ణిస్తాడని, కవిని తన కావ్యమే చిరంజీవిగా నిలుపుతుందన్న విషయాన్ని తెలుపుతూ జాషువా పద్యాలనే ఉదాహరించారు. జాషువా రాసిన ‘క్రీస్తు చరిత్రం’ పుస్తకానికి కేంద్రసా హిత్య అకాడమీ పురస్కారం లభించిందన్నారు. ఆయన శాసనమండలి సభ్యులుగా 1964లో నియమితుల య్యారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ పురస్కారం, పద్మభూషణ పురస్కారం పొందారన్నారు. సభాధ్యక్షులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ జాషువాను దళిత కవిగా కాకుండా విశ్వకవిగా చూడాలన్నారు. అనంతరం వక్త డా.చింతకుంట శివారెడ్డిని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, గ్రంథాలయ సహాయకులు జి.హరి భూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌ నిక, సిబ్బంది సుమతి, రాణి, విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, జానమద్ది నాగరాజు, కుమార స్వామి, భూపతి రాయల్, కొత్తపల్లి రామాంజనేయులు, రాయల్ కరిముల్లా తదితరులు కలసి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, జానమద్ది విజయభాస్కర్, కందిమల్ల రాజారెడ్డి, మధుబాబు, వై.ప్రభాకరరెడ్డి, దామోదరమ్మ, పోచంరెడ్డి సుబ్బారెడ్డి, పుత్తా పుల్లారెడ్డి, ఇంతియాజ్, మునికుమార్, భాస్కరరెడ్డి, శ్యామసుందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదాం: డివైఎఫ్‌వై





జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు యువతకు రోల్ మోడల్ షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు కోసం పోరాడదాం అని డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి తులసీశ్వర యాదవ్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా జమ్మలమడుగులో ప్రభుత్వ భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిఈశ్వర్ మాట్లాడుతూ యువతకు ఒక రోల్ మోడల్ అయినటువంటి ఒక ఆదర్శ మూర్తి అయినటువంటి భగత్ సింగ్ విగ్రహం జమ్మలమడుగులో కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. భగత్ సింగ్ రగిలి ఒక నిప్పు కలికాని యువత ఆయన స్ఫూర్తితో ముందుకు రావాలని అన్నారు. 23 సంవత్సరాల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఊరి కొయ్యను ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అన్నారు.నా దేహం కన్నా దేశం గొప్పది అని నినదించిన త్యాగశీలి భగత్ సింగ్ అన్నారు.చిన్న వయస్సులోనే స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యోధుడు భగత్ సింగ్ అన్నారు. ఆయన పోరాటపటిమా నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రధానంగా ఆయన స్ఫూర్తితో యువత ఉద్యోగ,ఉపాధి కోసం పోరాటాలలో భాగస్వామ్యం కావాలి అన్నారు. విభజన హామీలలో ప్రధానమైనది కడప ఉక్కు పరిశ్రమని అని అన్నారు.కరువుతో అల్లాడుతున్న వెనుకబడిన రాయలసీమ లో వలసలు నివారణ జరగాలంటే ఉపాధి పరిశ్రమ ఏర్పాటే ప్రధాన లక్ష్యం అన్నారు.అటువంటి కడప ఉక్కును కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదివాన్నారు. ఓట్లు సీట్లు ప్రాతిపదికన కడప ఉక్కు కేంద్ర ప్రభుత్వం చూస్తున్నాది అన్నారు. ఇక్కడ చదువుకున్న యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు వలసలు పోతున్నారు అన్నారు.కడప ఉక్కు పై కేంద్రం శీతకన్ను వేసిందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం కడప ఉక్కు కోసం కేంద్రాన్ని నిలదీసిన సందర్భంగా ఏది లేదన్నారు అందులో భాగంగానే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాయలసీమ ప్రాంత ప్రజలు వైసిపికి చెంపపెట్టు లాగా తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వముపైన ఆధారపడింది ఇదే సరైన సంధర్భమని కేంద్రాన్ని నిలదీయడానికి ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం కడప ఉక్కు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురా లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి ఉన్న పట్టదనే అనుమానం ఏమాత్రం లేదన్నారు. కడప ఉక్కు కోసం రాబోవు రోజులలో దీర్ఘకాలిక ఉద్యమం చేపడతామని యువత పోరాటాలలో కలసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహేష్. శ్యామ్. కళ్యన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్

## ఘనంగా భరతమాత ప్రియపుత్రుడు భగత్ సింగ్ జయంతి... ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన భరతమాత ప్రియపుత్రుడు భగత్ సింగ్ నవతరానికి ఆదర్శమని జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ,ఇస్లాంపురం పులివెందుల ప్రధానోపాధ్యాయులు లి"బండి సుధాకర్ రెడ్డి కొనియాడారు.భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆయన త్యాగాన్ని, ఆశయాలను, చిత్తశుద్ధిని ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశ సేవ చేయాలని, భగత్ సింగ్ అంటేనే "ధైర్యానికి ప్రతీక, దేశ భక్తికి ప్రతిరూపం, ధీరత్వానికి మారు పేరు..భయమేరుగని భారతీయుడు,అంతులేని ధైర్యానికి కొలమానం అని కొనియాడారు. 28 సెప్టెంబర్ 1907న పంజాబ్ రాష్ట్రం లో జన్మించారని బ్రిటిష్ ప్రభుత్వం ప్రజా భద్రత బిల్లు, వాణిజ్య, వివాద బిల్లు అనే రెండు అణచివేత బిల్లులను ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ భగత్ సింగ్ ఎస్.కె.దత్ ఏప్రిల్ 8, 1929న సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబు విసిరారు. అయితే వారి కరపత్రం వివరించినట్లుగా, వారి లక్ష్యం చంపడం కాదు, చెవిటివారికి వినిపించడం 12 మరియు విదేశీ ప్రభుత్వానికి దాని నిర్ద్వంద్వ దోపిడీని గుర్తు చేయడం. భగత్‌సింగ్, ఎస్.కె.దత్ ఇద్దరూ ఆ తర్వాత లొంగిపోయారు. విచారణను ఎదుర్కొన్నారు, తద్వారా వారు తమ కారణాన్ని మరింత ప్రోత్సహించారు. ఈ ఘటనలో వారికి జీవిత ఖైదు పడింది. ఈ కేసులో దోషిగా నిర్ధారించబడి 23 మార్చి, 1931 న లాహోర్లో సుఖ్దేవ్, రాజ్‌గురు లతో పాటు ఉరి తీయబడ్డాడని వీరికి నివాళిగా మార్చి 23ని ‘అమరవీరుల దినోత్సవం’గా మనమంతా జరుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సనావుల్లా, అబ్దుల్ లతీఫ్, యూనస్, ఇక్బాల్, నరసింహులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు



గోపవరం, మేజర్ న్యూస్ మడకలవారిపల్లి దళితవాడకు చెందిన వైకుంఠ రామకెసి కుటుంబం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత హక్కుల పోరాసమితి జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు పేర్కొన్నారు దాడి జరిగిన ప్రాంతాన్ని శనివారం ఉదయం పరిశీలించడం జరిగింది ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ మడకలవారిపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 789 790 లో వైకుంఠ రామ కేసుకి సంబంధించిన ఎకరా 90 సెంట్లలో తను రేకుల షెడ్లు చెట్లు నాటుకొని అక్కడ కాపురం ఉంటే కొంతమంది భూకబ్జాదారులు అగ్రిమెంట్తో ఆక్రమించేందుకు శుక్రవారం రాత్రి ఒంటిగంట సమయంలో 50 మందితో జెసిపి తీసుకొని ఆ ప్రాంతానికి రామకేసి పై దాడి చేసి కులం పేరుతో దూషించి ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేశారని భూ సమస్యలు ఏవైనా ఉంటే రెవెన్యూ అధికారుల ద్వారా పోలీసుల ద్వారా పరిష్కారం చేసుకోవాలి తప్ప ఇలా అర్ధరాత్రి రౌడీలతో దాడులు చేయించడాన్ని దళిత హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని వారన్నారు. ఈ మధ్యకాలంలో బద్వేల్ ప్రాంతంలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయని ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ యంత్రాంగం దళితులపై దాడులు జరగకుండా నివారించాలని అర్ధరాత్రి రామకేసి పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. డి హెచ్ పి ఎస్ నాయకులు ఓబులేసు ప్రభాకర్ వెంకటేష్ సుధాకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దజుటురు గ్రామంలో పోషకాహార మాసోత్సవం



వేముల, మేజర్న్యూస్: వేముల మండలంలోని స్థానిక పెద్దజుటురు గ్రామం నందు శనివారం ఉదయం పోషకాహార మాసోత్సవం కార్యక్రమం ను ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా ఆద్వర్యం లో చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం నందు,మహిళలకు గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తక్కువ బరువు ఎత్తు ఉండే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చూసించరు, ఏఎన్ఎం ఆద్వర్యం లో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగినది,పిల్లలకు పౌష్టిక ఆహారము, గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా కుండా ఐరన్ సిరప్ వాడాలని తెలపడం జరిగినది. అనంతరం పెద్దజుటురు గ్రామం లో పోషకాహార మాసోత్సవం సందర్బంగా ర్యాలి చేపట్టారు . ఈ కార్యక్రమం లో సిబ్బంది శివ ప్రసన్న, జ్యోతి, మల్లీశ్వరి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు పై చంద్రబాబు అబండాలు వేయడం మంచి పద్ధతి కాదు

## జగన్ పై చంద్రబాబు కక్ష సాధింపు చర్య - చంద్రబాబు నాయుడుది కపట నాటక రాజకీయం

## డిక్లరేషన్ పై రాజకీయం చేయడం హేమమైన చర్య - వైకాపా నాయకులు ప్రత్యేక పూజలు



పులివెందుల, మేజర్న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేస్తూ వైయస్సార్ సిపిరాష్ట్ర పిలుపుమేరకు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి లు కార్యకర్తలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు, తోమాలను వైయస్ మనోహర్ రెడ్డి తలపై పెట్టి గోవింద నామాలను స్మరిస్తూ పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కొన్ని దశాబ్ద కాలం నుంచి తిరుమల లడ్డుకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. అలాంటి లడ్డూ ప్రసాదాన్ని, ప్రతిష్టను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేసి హిందూ మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. గత పది రోజుల నుంచి తిరుమల లడ్డు తయారీలో కల్తీ తో పాటు అవకతవకలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సహచరులు విష ప్రచారం చేసి కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతినేలా చేస్తురన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమలలడ్డు మీద ప్రజల్లోకి అసత్య ప్రచారం చేస్తూ కుల మతాల మధ్య చిచ్చు రేపుతున్నాడన్నారు. లడ్డు విషయంలో కల్తీ జరిగిందని ఒక అపవాది చేసి అప్రతిష్ట పాలు చేశారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను డైవర్ట్ చేసేందుకు పవిత్రమైనటువంటి తిరుమల లడ్డుపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. వందరోజుల పాలనలో సూపర్ స్టిక్స్ పథకాలు అమలులో వైఫల్యం చెందడంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఇలాంటి చౌకబారు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.అందుకు ఆయన చేస్తున్న పాపాలను ప్రక్షాళన చేస్తూ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు వారన్నారు. తిరుమల లడ్డు పవిత్రతను కాపాడే విధంగా ప్రధాన అర్చకులచే పూజలు చేయించినట్లు వారు తెలిపారు. తిరుమల లడ్డు విషయంపై చంద్రబాబు నాయుడు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. తిరుమలకు వస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి అనేక ఆంక్షలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెట్టిందన్నారు. డిక్లరేషన్ పై జగన్మోహన్ రెడ్డి ఎందుకు సంతకం పెట్టాలో , అసలు పెట్టాల్సిన అవసరం ఏముందని వారు ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో ఎన్నోసార్లు తిరుమలకు వెళ్లినప్పుడు డిక్లేషన్ ఫారం లో ఎందుకు సంతకాలు పెట్టించుకోలేదని వారన్నారు. మానవత్వం నా మతం అని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నోమార్లు చెప్పారన్నారు. జగన్మోహన్ రెడ్డి తిరుమలకు వెళుతూ ఉంటే ఆయనకు మద్దతుగా అనేకమంది వైకాపాశ్రేణులు వెళ్లేందుకు సిద్ధమైతే చంద్రబాబు నాయుడు వైకాపాశ్రేణులకు నోటీసులు ఇప్పించి వెళ్లకుండా చేశాడన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రుక్మిణి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త రవి, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్,కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, కనక, రాయుడు,డేనియల్ బాబు, చంద్రమౌళి, నాగరాజు, శ్రీరాములు, గంగిరెడ్డి, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో బంగారు పతకాలను సాధించిన బీరం కళాశాల విద్యార్థి

## విద్యార్థిని ఘనంగా సత్కరించిన కళాశాల యాజమాన్యం



చెన్నూరు, మేజర్న్యూస్ : ర్యాంకులు,పర్సెంటైల్ ఏ కాదు క్రీడల్లో కూడా మాదే విజయమని బీరం కళాశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు ప్రభుత్వ కళాశాలలో ఎస్జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 టైక్వాండో,వ్రేజిలింగ్ జిల్లాస్థాయి క్రీడల్లో వైయస్సార్ జిల్లా బీరం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కడప విద్యార్థి వేముల ముని చైతన్య అనే విద్యార్థి అత్యుత్తమమైన ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయిలో రెండు బంగారు పతకాలను సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని బిరం సుబ్బారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే విశ్వం మొత్తం మనకు అనుకూలంగా మారి మనకు సహకరిస్తూ మనల్ని గెలుపు బాటలో నడిపిస్తుందని ఒకటి కాదు రెండు బంగారు పతకాలు సాధించిన ఘనత బీరం జూనియర్ కళాశాల కడప విద్యార్థులకు సొంతమని క్రీడల్లోనే కాదు ర్యాంకులు సాధించడంలో కూడా బీరం విద్యాసంస్థలదే ఎప్పుడూ తొలిమెట్టని తెలిపారు.ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థి ముని చైతన్యను అభినందించి ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో బీరం విద్యా సంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్,బీరం జూనియర్ కళా శాల కడప ప్రిన్సిపల్ బషీర్ అహమ్మద్,వైస్ ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హౌసింగ్ పెండింగ్ బిల్లులపై అధికారులు సమీక్ష



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలం స్థానిక లింగాల సచివాలయంలో మన ఇల్లు మన గౌరవంకార్యక్రమం నిర్వహించారు.హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్, స్వర్ణలత,మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలకు ప్రజల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో హౌసింగ్ కింద ఏవైనా బిల్లులు పెండింగ్ ఉంటే ఆ ఇంటిని మొత్తం పూర్తి చెస్తే వెంటనే ఆ బిల్లు మొత్తం మంజూరు అవుతాయని ఆమె అన్నారు. పంచాయతీ సెక్రెటరీ జ్యోతి మాట్లాడుతూ డిసెంబర్ లోపు పెండింగ్ ఉన్నటువంటి ఇల్లు మొత్తం పూర్తి చేసుకోవాలని పూర్తయిన ఇంటికి వెంటనే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తారని ఆమె ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,సివిల్ ఇంజనీర్ నవీన్, సచివాలయ సిబ్బంది హౌసింగ్ సిబ్బంది,విఆర్ఓ నారాయణ టిడిపి నాయకులు రామేశ్వర రెడ్డి, తిరుపాల్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, రాజ గొపాల్, రవితేజ ప్రజలు, పాల్గొన్నారు.

# మన ఇల్లు - మన గౌరవ కార్యక్రమం



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని పెద్ద కుడాల గ్రామంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ మురళీమోహన్ రెడ్డి, మాట్లాడుతూ గతంలో హౌసింగ్ ఏమైనా పెండింగ్ బిల్లులు ఉంటే ఆ ఇంటిని మొత్తం పూర్తి చేస్తే వెంటనే ఆ బిల్లు మొత్తం మంజూరు అయ్యేలా చూస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ఏఈ రామసూరారెడ్డి,మాట్లాడుతూ డిసెంబర్ ఆఖరి లోపు హౌసింగ్ పూర్తయిన వెంటనే పూర్తి బిల్లు మీకు వచ్చేలా తప్పకుండా చూస్తామని ఆయన హౌసింగ్ యజమానులకు హామీ ఇచ్చారు. హౌసింగ్ యజమానులకు సిమెంట్ ఎవరికన్నా కావాలన్నా గోడౌన్లో అందుబాటులో ఉందని ఆయన అన్నారు. ఎంపీడీవో లోకేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న హౌసింగ్ బిల్డింగులను వారు పరిశీలించామన్నారు. హౌసింగ్ బిల్డింగులకు ఇసుక కొరత ఉన్న వెంటనే ఇసుకవేర్ పాటు కూడా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిరణ్, పంచాయతీ సెక్రటరీ సురేష్ బాబు, పెదకూడాల సచివాలయ సిబ్బంది, ఆయా, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను, గురువులను మించిన స్ఫూర్తి ఇంకొకరు లేరు

## మున్సిపల్ కమీషనర్ వై.వి నందన్

కడప,మేజర్‌న్యూస్: తల్లిదండ్రులను, గురువులను మించిన స్ఫూర్తిదాలు ఇంకొకరు లేరని కడప మున్సిపల్ కమీషనర్ వై.వి నందన్ అన్నారు, కడప స్థానిక కృష్ణాపురం నారాయణ, పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంపరేషన్ ప్రోగ్రామ్ కు ముఖ్యఅతిథిగా కడప అడిషనల్ కమీషనర్ కె.రాకేష్ చంద్రం పాల్గొన్నారు, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు, వీరు తమ జీవితంలో పడ్డ ఇబ్బందులు వారు ఎదిగిన తీరు తెన్నులను విద్యార్థులకు తెలిపారు, క్రమశిక్షణ సమయపాలనను పాటిస్తూ లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ముందురెళితే విజయాలు వరిస్తాయని సూచించారు, పిల్లలు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా భూమి మీద అందరం పుడతాం కాని అందరికి సమానంగా ఉండేది సమయం ఆసమయాన్ని జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు, విద్యార్థుల సందేహాలకు ఎంతో ఓపికతో వారికి అర్థమయ్యే రీతిలో సమాధానపరచి ఆనందపరిచారు, గ్రూప్ కు వెళ్లాలంటే పిల్లల్లో కలిగే




భయాన్ని పిల్లు ఎలాగొట్టుకోవాలో సుచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎమ్ ఏ.శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ సంపత్, ఏవో రెడ్డియ్య, డీన్ సుమన్, భార్గవ్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# నేటి నుంచి పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక పెర్నపాడు సబ్ స్టేషన్ పరిధిలో నేటి నుంచి వరుసగా మూడు రోజులు అనగా 29,30,1 తేదీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు జే.ఈ. దినేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెర్నపాడు సబ్ స్టేషన్ పరిధిలో కొత్తగా లైన్లు లాగడం కోసం 33/11 కేవీ పేర్నపాడు సబ్ స్టేషన్ నందు గల 11కేవీ చగాలేరు ఫీడర్ లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా నిలిపివేయబడును అని కావున వినియోగదారులు ప్రజలు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రపంచ రాబిస్ డే అవగాహన ర్యాలీ




చాపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ రాబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రపంచ రాబిస్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరము డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతు ప్రపంచ రాబిస్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28 తారీఖున జరుపుకోవడం జరుగుతుందని గ్లోబల్ అలయాన్స్ ఫర్ రాబిస్ కంట్రోల్ స్థాపించిన 2007 నూండి ప్రతి సంవత్సరం అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాబిస్ వ్యాధి నివారించడానికి జంతువులకు టీకాలు వేయడం ద్వారా రాబిస్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఈ జోనోటిక్ వ్యాధి క్రూరమైనదని జంతువు యొక్క కాటు లేదా శ్రాకచ్ ద్వారా వ్యాపించి మరియు కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుందన్నారు. ఇమ్యునోగ్లోబిన్ మరియు వాక్సిన్ల వాడుతారు. 2030 నాటికి కుక్క మధ్య వర్తివయం రాబిస్ మరణాలను నిర్మూలన చేయవలయునని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తీర్మానం చేయడం జరిగింద ని ప్రజలకు అవగాహన కల్పించారు. రాబిస్ రెండు రకాలుంటుందని ఫూరియస్ రాబిస్ :-ఎనసాలిటిక్ రాబిస్ అని కూడ పిలుస్తారు ఇది 80% మానవ కేసులలో సభవిస్తాయి రోగులు హైడ్రోఫోబియా (నీటీ భయం ) కలిగి ఉంటారు.పక్షవత రాబిస్ :-మూగ రాబిస్ అని కూడ పిలుస్తారు.ఈ కార్యక్రమం లో డాక్టర్. శ్రీవాణి , సి హెచ్ ఓ మహాదేవ్ యాదవ్,ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, సూపర్ ఫార్మసీ ఆఫీసర్. జి.సుభాషిణి , స్టాఫ్ నర్ సావిత్రి హెల్త్ అసిటెంట్. భాస్కర్, వైద్య సిబ్బంది,ప్రజలు, ఆశలు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ కాలువలో పడి వ్యక్తి మృతి



ఖాజీపేట, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఖాజీపేటలోని సీతానగరం గ్రామానికి చెందిన కల్లూరి.నాగేంద్రుడు తండ్రి గంగన్న 46 సంవత్సరాల వయసుగల వ్యక్తి వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడని 26-09-2024 తారీకున రాత్రి పది గంటల సమయంలో కల్లూరి.నాగేంద్రుడు ఇంటి నుండి తన పొలానికి నీరు పెట్టుటకు పోయి తిరిగి ఇంటికి రానందున తన భార్య సుభాషిని బంధువులు కలిసి వెతుకుతూ ఉండగా శనివారం రోజున సీతానగరం గ్రామానికి దక్షిణ వైపున గల కేసీ కెనాల్ సబ్ కాలువలో కల్లూరి.నాగేంద్రుడు శవమై నీటిలో తేలియాడుతూ కనిపించాడని మృతుడు భార్య సుభాషిని తెలిపిందని మృతుడు నాగేంద్రుడు మద్యం మత్తులో కాలువ కట్టపై నిద్రిస్తూ ప్రమాదవశాత్తు తన భర్త కాలువలో పడి చనిపోయి ఉంటాడని మృతుని భార్య సుభాషిని పేర్కొన్నారని మృతుడు నాగేంద్రుడు భార్య సుభాషిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాడిని కడప పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తమై తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఖాజీపేట మండల సి.ఐ ఆర్.మోహన్ తెలియజేశారు.

# ప్రజల దృష్టి మళ్లించడానికే తిరుమల లడ్డుపై ఆరోపణలు

## ఎమ్మెల్యే డాక్టర్ సుధా



అట్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా వంద రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని ప్రభుత్వం పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తున్నందున రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికే తిరుమల లడ్డును తెర పైకి తీసుకొచ్చి వివాదం చేస్తున్నారని తిరుమల పవిత్రతను వెంకటేశ్వర స్వామి వారి తిరుమల లడ్డు ప్రసాదం విశిష్టతను స్వామి వారి వైభవాన్ని చంద్రబాబు నాయుడు రాజకీయ దుర్బుద్ధితో అపవిత్రం చేశారని చంద్రబాబు చేసిన పాపాన్ని ఆ దేవుడు ప్రక్షాళన చేయాలని వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాలలో వైసిపి నాయకులకు కార్యకర్తలకు ,అభిమానులకు, పూజలు చేయాలని పిలుపు ఇచ్చిన మేరకు శనివారం అట్లూరు మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కడప బద్వేల్ రహదారిలో వెలసిన పోలేరమ్మ గుడిలో వైసీపీ మండల కన్వీనర్ ముదమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరై పూజలు చేశారు ఈ కార్యక్రమంలో అందూరి రామకృష్ణారెడ్డి, రొండా మల్లికార్జున రెడ్డి, మాధవరెడ్డి, మన్యం మల్లికార్జున రెడ్డి, రాజవోలు వెంకటసుబ్బారెడ్డి, ముదమాల గోవర్ధన్ రెడ్డి, కల్లూరు మునెయ్య, మద్దిక మునిరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, దున్నూతల రాజారెడ్డి, తిరుపాల్ రెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, సిద్ధవటం పెంచల్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపిక



వేంపల్లె, మేజర్‌న్యూస్: జోరియింట్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. ఫైనల్ ఇయర్ సిఎస్ఇ చదువుతున్న వీరికీ రూ. 5.5 లక్షల వార్షిక వేతనం లభించనున్నట్లు తెలిపారు. డైరెక్టర్ తో పాటు రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ సండ్రా, ఏఓ రవికుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు కేజీవీబీ విద్యార్థిని ఎంపిక

## విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపాల్ నసీం మునిష



వల్లూరు, మేజర్‌న్యూస్ : చదువుతోపాటు క్రీడలు అవసరమని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా అన్నారు, వల్లూరు మండల పరిధిలో ఉన్న కస్తూర్బా పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న డి హాసిని విద్యార్థిని జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా కేజీవిబి ప్రిన్సిపాల్ నసీం మునిషా మాట్లాడుతూ శనివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో విద్యార్థిని డి హాసిని పాల్గొని ప్రతిభ చాటిందన్నారు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు 17 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు నిర్వహించిన హై జంపులో జిల్లాస్థాయిలో రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం అభినందనీయమన్నారు, ప్రతి విద్యార్థికి చదువు ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరం అన్నారు, క్రీడల పట్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు, అనంతరం వ్యాయామ ఉపాధ్యాయురాలు రూతు విద్యార్థిని డి హాసినిని అభినందించారు.

# గోవుల సంరక్షణ బాధ్యత యజమానులదే : సి.ఐ.



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: గోవుల సంరక్షణ బాధ్యత యజమానులదేనని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్లలో గోవులను రోడ్లపై వదిలేయడం వలన ట్రాఫిక్ సమస్యలు అధికమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. యజమానులు స్పందించకపోతే మూడు రోజులు గడువు ఇస్తా మని, అప్పటికీ స్పందించకపోతే వాటిని గోశాలకు తరలిస్తామని తెలిపారు.

# వసతిగృహాలు పరిశీలన



చక్రాయపేట మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ, బీసీ బాలుర వసతిగృహాలను లక్కిరెడ్డిపల్లె జూనియర్ న్యాయమూర్తి ఫయాజున్నా శనివారం పరిశీలించారు వసతిగృహాలలోని వంట గదులు విద్యార్థుల హాస్టల్ మరియు పరిస ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వసతిగృహ సంక్షేమ అధికారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారులు కేశవ రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.